రేపు జాబ్ మేళా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు పలు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలను కల్పించుటకు రేపు ఉదయం 10-30 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ఐటీఐ క్యాంపస్, మిర్యాలగూడ రోడ్ నల్గొండలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు నల్గొండ జిల్లా ఉపాధికల్పనా అధికారి ఎస్. పద్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి బయోడేటా, సర్టిఫికెట్ల జీరాక్స్ తీసుకుని జిల్లా ఉపాధికల్పనా కార్యాలయం, ఐటీఐ క్యాంపస్, మిర్యాలగూడ రోడ్, నల్గొండ నందు హాజరు కావాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 9951720856ను సంప్రదించాలని పేర్కొన్నారు.

పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు చెందిన కొండ చిన్న నాగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎక్సైజ్ సీఐ ఎండి సాథిక్ అలీ కుటుంబ సభ్యులను పరామర్శించారు.18వ వార్డు చెందిన గోగుల చిన్న ముత్తయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆర్థికసాయం అందజేశారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బట్టీల్లో మగ్గుతున్న సంక్షేమం

- విద్యాబుద్ధులకు దూరంగా విద్యార్థులు
- చట్టమున్నా.. అతిక్రమణే..!

నవతెలంగాణ-నల్లగొండటౌన్



ఇటుకబట్టీల చెంతన గతంలో వర్క్‌సైట్ స్కూళ్లను ఏర్పాటు చేసేవారు.విద్యావాలంటీర్లతోపాటు కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. బడిబయట ఉన్న పిల్లల లెక్కింపునకే వీరు పరిమితం అవుతుండగా వలసకూలీలు స్థానికంగా ఉండటం లేదనే సాకుతో వారి పిల్లలకు విద్యావసతిని దూరం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 410 ఇటుకబట్టీలు...

నల్లగొండ ఉమ్మడి జిల్లాలో 410 ఇటుక బట్టీలున్నాయి. ఇందులో నల్లగొండ జిల్లాలోనే 200 పైగా వరకు ఉండగా సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో వందల సంఖ్యలో ఏర్పాటయ్యాయి.ఒక్కో మండలంలో ఇవి పదుల సంఖ్యలో నిర్మితమవుతున్నాయి.వీటి చెంతన దాదాపుగా వెయ్యికి పైగా కుటుంబాల కార్మికులు పని చేస్తున్నారు.దాదాపుగా 600-800 మంది 12 ఏళ్లలోపు చిన్నారులు పని ప్రదేశాల్లో కాలం వెళ్లదీస్తుండటం బాధకలిగించే విషయం.!

చట్టమున్నా.. అతిక్రమణే..!

అసంఘటిత రంగాల్లోని కూలీలకు వెన్నుదన్నుగా ఉండేందుకు 1979 కార్మిక చట్టం ఉంది. ఈ చట్టం ప్రకారం కూలీలకు పని చేసే చోట వసతులు ఏర్పాటు చేయాలి. ఇక్కడి కుటుంబాలకు వైద్యం, విద్య సక్రమంగా అందాలి. తాత్కాలిక పాఠశాలలను విధిగా ఏర్పాటు చేయాలి. ఇందుకోసం రెండు మూడు బట్టీలకు కలిపి ఒకచోట బడిని పెట్టాలి. కాని ఇది ఆచరణకు నోచుకోవడం లేదు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ సమయంలో ఇక్కడ తనిఖీ చేస్తున్నా.. అది కేవలం మొక్కుబడి తంతుగానే మారుతోంది. 2022లో కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చింది. గ్రామాల చెంతన కాలుష్య సమస్యను తీర్చాలని నివాసప్రాంతాలకు, పండ్ల తోటలకు, రెండు ఇటుక బట్టీల మధ్య 0.8 కి.మీ.ల దూరం ఉండాలనే నిబంధన పెట్టింది. ఇది జిల్లాలో ఎక్కడా అమలవడం లేదు.

నిబంధనలేవీ...?

ఇటుకబట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతి తీసుకోవాలి. గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసేవాటికి తీర్మానం తప్పనిసరి. కాలుష్య నియంత్రణ అధికారి అనుమతి ఉండాలి.అయితే చాలాచోట్ల ఇవేవీ పట్టించుకోకుండా పంచాయతీల సహకారంతో ఏర్పాటు చేస్తున్నారు.అటవీ ప్రాంతం, పొలాల మధ్యన, చెరువుల చెంతన కాల్వలకు సమీపంలో ఏర్పాటైన వీటి కోసం మట్టిని, కలపను, బొగ్గును దండిగానే ఉపయోగిస్తూ సహజ సంపదను ఇష్టానుసారంగా కొల్లగొడుతున్నారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఉచిత విద్యుత్,బోరు నీటిని కూడా ఎక్కువగా వినియోగిస్తున్నారు.దీంతో విద్యుత్‌శాఖకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది. వీటి చెంతన కార్మికులు వెట్టిచాకిరీ సహా నిర్బంధాలను ఎదుర్కొంటున్నా అధికారులు అటువైపునకు కన్నెత్తి చూసిన సందర్భాలు తక్కువ. ఛత్తీస్‌గఢ్, బీహార్, మహారాష్ట్ర, గద్వాలకు చెందిన వారు ఇక్కడికి వచ్చి వలస ఉంటూ ఉపాధి పొందుతున్నారు. కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనాలు చెల్లించడం లేదనే ఆరోపణలున్నాయి, పనిప్రదేశంలో వసతులు కల్పించడం లేదు. అప్పుడప్పుడు జరిగే తనిఖీల్లో గుర్తిస్తున్నా అది మొక్కుబడి చర్యగానే మారింది. అవస్థలనేకం..

బట్టీల యజమానులు కనీస సౌకర్యాలను కల్పించడం లేదు

తాత్కాలికంగా తడకలు లేదా గడ్డితో ఏర్పాటు చేసుకున్న చిన్నగుడిసెల్లోనే వీరి జీవనం సాగుతోంది.రాత్రి వేళ ప్రమాదాలు జరిగినా.. గాయపడినా.. ఆస్పత్రికి తీసుకెళ్తున్న సందర్భాలు తక్కువ. పెద్దగాయాలైనప్పుడే చొరవ యాజమాన్యం చూపిస్తున్నారు. కూలీలకు గంపగుత్తగా ఇంత మొత్తమని మాట్లాడుకుంటున్నారు. రోజులో ఇన్ని ఇటుకలకు రూ.900 అనే విధంగా శ్రమదోపిడీ చేస్తున్నారు. ముందుగా ఎంతోకొంత నగదు చెల్లించి ఇక్కడికి తీసుకొచ్చాక.. వారికి ఇచ్చే మొత్తం సహా చేయించుకునే పని పరంగా వ్యత్యాసముంటుంది. కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, భోజన వసతి, మూత్రశాలల నిర్మాణం నిబంధనకు అనుగుణంగా లేదు.

కమ్యూనిజం అజేయం

నవతెలంగాణ-నల్గొండటౌన్



దేశంలో పెట్టుబడిదారీ దోపిడీవర్గం శాశ్వతం కాదని కమ్యూనిజమే అజేయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండా శ్రీశైలం అన్నారు.బుధవారం కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక 176వ వార్షికోత్సవం రెడ్‌బుక్ డే సందర్భంగా నల్లగొండ దొడ్డి కొమరయ్య భవన్‌లో సోషలిజం విజయాలు- విచ్ఛిన్నాలు అనే పుస్తకాన్ని పఠనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోపిడీదారులకు పెట్టుబడుదారులకు సింహ స్వప్నంగా కమ్యూనిజం నిలుస్తుందని అన్నారు. దేశంలో మతోన్మాదులు మతాల మధ్య జాతుల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న మితవాద శక్తులను నిరోధించడానికి లెఫ్ట్ భావజాలం వద్ధి చెందడానికి దేశంలో కమ్యూనిస్టు వామపక్ష అభ్యుదయవాద శక్తుల మధ్య సంఘీభావం సహకారం పెరగడం ఎంతో అవసరమని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, గంజి మురళీధర్, మల్లం మహేష్, సైదులు, పాల్గొన్నారు.

వైద్యరత్న అవార్డులు అందుకున్న నీలగిరి ఐఎంఏలు

నవతెలంగాణ-నల్గొండటౌన్



మదర్ ఫౌండేషన్ 15వ వార్షికోత్సవాల సందర్భంగా దేవుని తర్వాత దేవునిగా భావించే డాక్టర్లను ఆయా స్పెషాలిటీస్ ద్వారా మంచి సేవలు సమాజానికి అందించిన వారిని అతిథుల మధ్య సన్మాన మెమెంటోలతో సత్కరించటం జరుగుతుంది. అందులో భాగంగానే బుధవారం15వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నల్లగొండ జిల్లా నుంచి నీలగిరి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అనితారాణి, కోశాధికారి, డాక్టర్ ప్రవీన్, ఉపాధ్యక్షులు డాక్టర్ విశ్వజ్యోతి, సహాయ కార్యదర్శి డాక్టర్ కీర్తిరెడ్డిలను మహిళా జడ్జి నంద, ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు మల్లికార్జున్, దైవజ్ఞశర్మ చేతుల మీదుగా వైద్యరత్న బిరుదులు అందుకున్నారు.ఈ సందర్భంగా ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు మాట్లాడుతూ మరింత బాధ్యతను పెంచి సమాజంలో ఇంకా చురుగ్గా సేవలు అందించే విధంగా చేసిన మదర్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.మమ్మల్ని కనిపెంచి పోషించిన తల్లిదండ్రులను,విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను, సేవ అనే గుణాన్ని డాక్టర్ల మనస్సులో నింపిన మదర్‌థెరిస్సాను ఎన్నటికీ మరిచిపోమన్నారు. వైద్యరత్న అవార్డులు అందుకున్న డాక్టర్లుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ అభినందనలు తెలియజేశారు.

పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలి

- కొలువు సాధించినందుకు గర్వపడాలి
- ట్రైనీ కానిస్టేబుళ్ల శిక్షణా కార్యాక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ చందనాదీప్తి

నవతెలంగాణ-నల్గొండటౌన్



పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని జిల్లా ఎస్పీ చందనాదీప్తి అన్నారు. జిల్లా పోలీస్ శిక్షణాకేంద్రంలో నూతనంగా ఎంపికైన ట్రైనీ కానిస్టేబుల్స్‌కు 9 నెలల శిక్షణ నిమిత్తం సంగారెడ్డి, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాల నుండి వచ్చిన ఏఆర్ విభాగానికి చెందిన 203 మంది పురుష అభ్యర్థుల శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డీటీసీలో బుధవారం జ్యోతి ప్రజ్వల చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ట్రైనీ కానిస్టేబుళ్ళకు ముందుగా అభినందనలు తెలిపి మాట్లాడారు.వేలాది మంది అభ్యర్థులతో పోటీపడి తుది పరీక్షలో అర్హత సాధించి ఎంపికై శిక్షణ కోసం పోలీస్ శిక్షణా కేంద్రానికి వచ్చి తొమ్మిది నెలలు పాటు క్రమశిక్షణతో వ్యహరిస్తూ శిక్షణ సమయంలో ఇండోర్, ఔట్ డోర్ లలో శిక్షకుడు తెలిపే ప్రతి అంశాలపై పట్టు సాధిస్తూ తొమ్మిది నెలలు పూర్తి చేసుకొని ముందుకు సాగాలన్నారు.పోలీస్ శాఖలో సమాజంలో ప్రజా సేవ చేయుటకు మంచి అవకాశం ఉంటుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజా సేవ చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలన్నారు.ఈ తొమ్మిది నెలల పాటు కొనసాగే ఈ శిక్షణ విజయవంతంగా పూర్తికొని అప్పగించిన విధుల్లో రాణిస్తూ మున్ముందు ఉన్నత స్థాయిలకు వెళ్తూ పోలీస్‌శాఖకు మీ కుటుంబసభ్యులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు.ఈ కార్యక్రమములో డీటీసీ ప్రిన్స్‌పాల్ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, వైస్ ప్రిన్స్‌పాల్ డీఎస్పీ విఠల్‌రెడ్డి, ఎస్‌బీ డీఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు గోపి,సత్యనారాయణ, కొండల్‌రెడ్డి,కరుణాకర్, ఆర్‌ఐలు హరిబాబు,సూరప్పనాయుడు,ఎస్సైలు, అవుట్ డోర్, ఇన్‌డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణా కార్యక్రమం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులు, ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని నియోజకవర్గానికి 8 మంది చొప్పున ఎంపిక చేసిన ట్రైనర్స్‌కు ఎన్నికల విధులు, ఏర్పాట్లు, మార్గదర్శకాలు, తదితర అంశాలపై జిల్లా మాస్టర్ ట్రైనర్స్ బృందంచే శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ ఏడి హుస్సేన్‌బాబు, మాస్టర్ ట్రైనర్స్ తరాల పరమేష్, బాలు, గోపి, సోమయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాతభాషను గౌరవించి భాష అభివద్ధికి పాటుపడాలి

- కవి అద్దంకి లక్ష్మయ్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మాతభాషను గౌరవించి భాష అభివద్ధికి పాటుప ాడాలని కవి, గాయక ుడు అద్దంకి లక్ష్మయ్య అన్నారు. అంతర్జాతీయ మాతభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అయనా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి భాషపట్ల అభిమానం కలిగి ఉన్నప్పుడే వారు అన్ని విషయాలలో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు.కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయని, ఎవరి భాష వారికి ఇష్టమైనదని, తెలుగు భాష మనకు ఎంత మధురమైనదో ఇతరుల మాతభాషలు కూడా వారికి అంతే మధురమైనవని కావున ప్రతి ఒక్కరు మాతభాషలను గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ మునీర్, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కష్ణ కౌండిన్య, అధ్యాపకులు ఎస్.లవేందర్ రెడ్డి, జి గోవర్ధనగిరి, డాక్టర్ టి.సైదులు, ఎస్ ప్రభాకర్, బి రమ్య, డి .అంజయ్య. గ్రంథపాలకులు డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-చండూరు



టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్‌రెడ్డి తల్లి గుర్రం నర్సమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం), రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి, మునుగోడు డివిజన్ రైతుసంఘం మేక రవీందర్‌రెడ్డి పరమర్శించారు.తన తల్లి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శిరిదేవపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ కార్యదర్శి బొల్లం శ్యామ్‌సుందర్, సిద్దగోని నగేష్, రాజు, కృష్ణమాచారి, పంతంగి నర్సింహ, గుర్రం నర్సిరెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

రైతుబంధు విడుదల చేయాలి

నవతెలంగాణ-చండూరు

రాష్ట్ర ప్రభుత్వం మూడెకరాల లోపు మాత్రమే రైతుబంధు వేయడం జరిగిందని, ఇంకా వేయని వారికి రైతుబంధును వెంటనే నిధులు విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకర్లతో మాట్లాడారు. నిరుపేద కుటుంబాలైన దళిత బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు రైతుబంధు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉన్నదన్నారు.కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో నియోజకవర్గంలో ఉన్న నిరుపేద కుటుంబాల అందరిని కలుపుకొని తమ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడండి

- నకిరేకల్ కమిషనర్ బాలయ్య

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ డి.బాలయ్య కోరారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 వరకు ఉన్న ఇంటి పన్ను, నల్ల పన్ను, వ్యాపార లైసెన్స్, కొత్త, పాత బకాయిలు తప్పనిసరిగా చెల్లించాలన్నారు.బిల్ కలెక్టర్లు పన్నులను వసూలు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు.ఈ సమావేశంలో వార్డ్ ఆఫీసర్లు,బిల్‌కలెక్టర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 25న నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యలను సవాళ్లుగా స్వీకరించి పరిశోధనలు చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను సవాళ్ల గా స్వీకరించి విద్యార్థులు పరిశోధనలు చేయాలనిఎం జీయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి విద్యార్థులకు సూచించారు.చెర్వుగట్టు గ్రామంలో జరుగుతున్న శీతాకాల శిబిరాన్ని ఆయన సందర్శించి కార్యక్రమాలను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలిసి శ్రమదానం చేస్తూ వారి యొక్క అనుభవాలను, గ్రామ యొక్క స్థితిగతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు గ్రామీణ వాతావరణాన్ని ఆకలింపు చేసుకొని సమస్యలను సవాళ్లుగా స్వీకరించి పరిశోధనలు పూనుకోవాలని సూచించారు.ఈ దశలో సేవా తత్పరతను అలవర్చుకొని దేశాభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఒగ్గు సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న 8 మంది జూదరులు అరెస్టు

వివరాలు వెల్లడించిన ఎస్పీ చందనాదీప్తి

నవతెలంగాణ-నల్గొండటౌన్

పేకాట ఆడుతున్న 8 మంది జుదరులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ చందనా దీప్తి బుధవారం తెలిపారు. జిల్లాలో అసా ంఘిక కార్యకలాపాలైన గంజా, జూదం, బెట్టింగ్, అక్రమ పీడీఎస్ రైస్ రవాణాలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా యస్పి ఆదేశాల మేరకు తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానారెడ్డి కాలనీ గ్రామ శివారు పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం, స్థానిక పోలీస్ సిబ్బంది సమన్వయంతో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది నిందితులు జటవత్ రమేష్, రమావత్ భాస్కర్, బొజ్జ సాంబశిరరావు, ఉడుతూరి రమణ రెడ్డి, రమావత్ కమల, పొదిల్ల మల్లయ్య, జటావత్ శ్రీను, రమావత్ జగన్‌ను పట్టుకున్నారన్నారు. వీరి వద్ద నుండి 35580 రూపాయల నగదు, ఏడు మోటర్ సైకిల్లు,ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.ఎవరైనా జూదం,బెట్టింగులు, అక్రమ పీడీఎస్ రైస్ తరలింపు లాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా ఈలాంటి కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 గానీ, సంబంధిత పోలీస్‌స్టేషన్‌కిగాని సమాచారం అందించాలని,వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

సంత్ సేవలాల్ జయంతినీ విజయవంతం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 24న మిర్యాల గూడలో జరగనున్న శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను విజయ వంతం చేయలని బంజారా సంఘం నాయకులు దీరవత్ రవితేజ నాయక్, నాగు నాయక్, మాన్య నాయక్, సిద్దునా యక్‌లు తెలిపారు. బుధవారం జయంతి ఉత్సవం జరిగే సంత్ సేవలాల్ భవనంలో జరిగే భోగ్ బంధార్ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.ప్రతి బంజారా బిడ్డ జయంతి ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మిర్యాలగూడలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బంజారా భవన్ వరకు గిరిజన వేషధారణ, కోలాటం, డప్పు వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించబడుతుందనీ చెప్పారు. గిరిజన ఎమ్మెల్యేలు హజరవుతున్నందున పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో నాగరాజు, సైద, నాగ దేక,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతికి రవీందర్ సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మండలపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పొడిశెట్టి లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.ఆయన వెంట గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు బండ వెంకటరెడ్డి, చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు మలికిరెడ్డి రంగారెడ్డి, నాయకులు రమేష్, సాయి అశోక్, రాములు, చంటి, చింటూ, సందీప్, కరుణాకర్, వెంకన్న మహేష్, శ్రవణ్, రఘు పాల్గొన్నారు.

ఎంపీఓకు సన్మానం

నవతెలంగాణ-దామరచర్ల



నూతన మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పరంగి సురేష్, దామరచర్ల మండల కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, బి.దుర్గప్రసాద్, మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శివచరణ్, తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ పథకానికి 2,500 దరఖాస్తులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద మిర్యాలగూడ మున్సిపాలిటీ మెప్మా విభాగానికి 2,500 దరఖాస్తులు వచ్చాయని మునిసిపల్ కమిషనర్ ఎండి. యూసఫ్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 18 రకాల వృత్తుల వారికి పథకం కింద లక్ష రూపాయలు రుణాలు అతి తక్కువ వడ్డీపై బ్యాంకులు మంజూరు చేస్తాయని ఆయన తెలిపారు. దరఖాస్తు దారుడు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్, రేషన్ కార్డు జీరాక్స్, ఆధార్ కు లింకైనా మొబైల్ నెంబర్ జత పర్చాలని కోరారు. వచ్చిన దరఖాస్తులను మెప్మా విభాగం వెరిఫికేషన్ చేసి ఇప్పటివరకు 1,800 దరఖాస్తులను పథకం చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ కు సమర్పించామన్నారు. ఎంపికైన వారికి 5 నుండి 7 రోజులు శిక్షణ, ఆసక్తి ఉన్నవారికి 15రోజులు, శిక్షణ సందర్భంగా రోజు 500 రూపాయలు చెల్లిస్తామని, రూ.15,000ల టూల్ కిట్ ఇస్తారని తెలిపారు. మొదటి సరి లక్ష రూపాయలు ఋణం 18 నెలలు రిపేమెంట్, రెండో సారి రూ.2లక్షలు 30 నెలలు రిపేమెంట్, రుణాలకు 5 శాతంఅతి తక్కువ వడ్డీ ఉందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మెప్మా సిఓ ఎం.శ్రీనివాస్ ఉన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నంభాపురం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గుడిపల్లి ఎస్సై డి నరసింహులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నంభాపురం గ్రామానికి చెందిన భీమానాయక్, సైది దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రెండు రోజుల క్రితం బీమానాయక్ అస్వస్థతకు గురయ్యాడు. మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో కడుపులో మంట వస్తుంది అనడంతో మరల స్థానిక ఆర్‌ఎంపీ వైద్యుని దగ్గరికి తీసుకెళ్లగా ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హాలియాకు పంపగా.. ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయారని వారు తెలిపారన్నారు. మృతుని భార్య రమావత్ సైది ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుదవారం అనుమానాస్పద కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎంసీసీఐయూ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ కమిటీ మేరకు ఎంసీపీఐయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ రౌండు నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు మత సామ్రాస్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు దేశంలో రోజురోజుకు పోతుందని అన్నారు తమ తప్పుడు ఆలోచనలతో లౌకిక రాజ్యాన్ని మతరాజ్యంగా తయారు చేయాలని పూనుకుంటున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ కేంద్ర ప్రభుత్వం తప్పుడు ఆలోచనలను ప్రజలపై రుద్ది ప్రజలలో ఐకమత్యం లేకుండా చేస్తుందన్నారు కార్పొరేట్ల ప్రయోజనం కోసం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతసామ్రాస్యానికి ప్రమాదాన్ని తీసుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు రైతులకు పండించిన పంటకు చట్టం చేయకుండా కార్మికులు ఎన్నో సంవత్సరాలు 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటల పని దినాన్ని తీసుకొస్తుందన్నారు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కార్మికుల శ్రమ దోచుకొని తక్కువ జీతాలు ఇస్తున్నారని అన్నారు భారతదేశ ప్రజలు ఆనాడు దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ పాలకులను గడగడ లాడించి తరిమికొట్టిన చరిత్ర భారత జాతికి ఉందన్నారు మతోన్మాదులు మతాన్ని ముందు పెట్టుకొని ప్రజలని విడదీసి పాలించు అదే విధంగా కేంద్ర పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడే లౌకిక శక్తులను గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి, నాయకులు మోహన్ నాయక్, కిరణ్, భరత్, ఆశీర్వాదం, వీరన్న, జ్యోతి, లింగమ్మ, సాలమ్మ, శీను, పవన్, ప్రశాంత్, సతీష్, హరీష్, మహేందర్, కిరణ్, శంకర్, సుజేందర్ పాల్గొన్నారు.

'మాతృభాషను కాపాడుకోవాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

మాతృభాషను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య కోరారు. బుధవారం ఆ కళాశాలలో తెలుగు విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతభాష పరిరక్షణ ప్రథమ కర్తవ్యం అని ఈ సంవత్సరం "బహుభాషా విద్యను ఆవశ్యకత" లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యు ఏ సి కోఆర్డినేటర్ ఈ రామ్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ టి వెంకటరమణ, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యన్ కోటయ్య, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ టు ప్రోగ్రామ్ ఆఫీసర్ జె నరేందర్ రెడ్డి, బోధన,బోధనేతర సిబ్బంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ విద్యార్ధిని,విద్యార్ధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | ఫిబ్రవరి 22. 2024 | www.navatelangana.com

ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామపంచాయతీ సిబ్బంది

నవతెలంగాణ-చివ్వెంల

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ సంతోష్‌కుమార్‌ను బుధవారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాగర్, రాంబాబు, క్రిష్ణనాయక్, రాంబాబు,మర్రిభిక్షం, మంగ్యా నాయక్, రాములు, శ్రీనునాయక్, పూలమ్మ శంకర్, వీరమ్మ, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం బండపల్లి గ్రామానికి చెందిన లకావత్ అరుణ అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ దృష్టికి తీసుకువెళ్లగా చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2.50 లక్షల ఎల్ఓసీ చెక్కును బుధవారం ఎమ్మెల్యే తనయుడు మందుల సూర్యకిరణ్ అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. నిరుపేదలకు వైద్య సహాయం అంది ంచేందుకు బాధితులకు ఆర్థిక సాయాన్ని వెంటనే మంజూరు చేస్తున్నారని చెప్పారు.





విద్యార్థులకు చల్లా తేజ సహకారం అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లా తేజ ఆర్థికసహాయంతో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పశువుల అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ప్యాడ్లు, పెన్నుల పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిత్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తో పాటు పరీక్ష ప్యాడ్, పెన్నులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు యువజన కాంగ్రెస్ చేస్తున్న సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ లింగంపల్లి గ్రామఅధ్యక్షుడు మట్టి నరేష్, నాయకులు కొరివి గంగయ్య,మదాసు దయాకర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బొల్క సైదులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్‌నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సామిల్ వర్కర్స్ యూనియన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్లుగా పట్టణంలో వివిధ సామిల్ లో పనిచేస్తున్న సామిల్లు కార్మికులకులు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు కూరగాయలు ధరలు పెరుగుతున్న కానీ వారికి కనీసవేతనం పెరగడం లేదన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, గంటెల శ్రీను, పిడతల కొండయ్య ఎస్.రమేష్ ,జి వెంకటేష్, రాంకోటి చంద్రశేఖర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సానుభూతిపరురాలి మృతి

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు, ఆర్యవైశ్య సంఘం పెద్దలులకుమారపు ప్రసాద్(ఎల్‌వీ) సతీమణి రత్నమాల(60)మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని ఆ పార్టీ నాయకులు సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ రత్న మాల ఆకాల మృతి బాధాకరమన్నారు పార్టీ సానుభూతిపరురాలిగా ఉంటూ తుదిదాకా సేవలందించారని కొనియాడారు. ఆమె మృతి పార్టీ ప్రజాసంఘాలకు తీరనిలోటని ఆవేదన వ్య క్తం చేశారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలిపిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట్‌రెడ్డి, మండలకార్యదర్శి చందా చంద్రయ్య, మునగాల శాఖ కార్యదర్శులు గడ్డంవినోద్, కిన్నర వెంకన్న, రైతుసంఘం నాయకులు దేవరం శ్రీనివాస్‌రెడ్డి, మృతురాలి భర్త ఎల్వీ.ప్రసాద్, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు ఉన్నారు.

సీపీఐ(ఎం) నాయకులు బాలు మృతి

నవతెలుగాణ-మఠంపల్లి

మండలకేంద్రనికి చెందిన సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ సభ్యులు భూక్యా బాలునాయక్ బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. పలువురు పార్టీ నాయకులు మృత దేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. బాలు మృతి పార్టీకి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్‌మియా, మండల కమిటీ సభ్యులు పాడిచెట్టి రాము, పాదిల రవి తదితరులు ఉన్నారు.



గుండెపురి జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వపరిపాలన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా మామిడి మనీషా, డీఈవోగా అశ్విని, ఎమ్మెల్యేగా ప్రేమ్ కుమార్, ఎంపీడీవో గా మనోహర్, జడ్పీ సీఈవోగా కోమ లత, ఎంఈఓగా బిందు, సర్పంచ్‌గా భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీగా మహేశ్వరి, ప్రిన్సిపల్ సెక్రెటరీగా శివమణి, ప్రధానోపాధ్యాయులుగా మౌనిక, ఉపాధ్యాయులుగా నరేష్ జ్ఞానేశ్వరి, యశావిని, దుర్గా, కృష్ణవేణి,దివ్య సంగీత ధీరజలు వ్యవహరించారు. ఎమ్మెల్యే, డీఈవో, కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రెటరీగా చేసిన పాత్రలను చూసి గ్రామస్తులు అభినందించారని పాఠశాల హెచ్‌ఎం జి.రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమ య్య, లక్ష్మణ్, రవి,స్వరూపారాణి, ఆనందభాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్థివదేహానికి నివాళి

నవతెలంగాణ-చివ్వెంల

ఐలాపురం గ్రామ వాస్తవ్యులు అరిగే నరేష్ సతీమణి అరిగే భవాని దురదృష్టవశాత్తు అకాల మరణం చెందారు. బుధవారం ఐలాపురం గ్రామం మాజీ సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీను ఆమె పార్థివదేహానికి పూలమాలలేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామపెద్దలు సల్మాన్, జానయ్య, సతీష్,మహేష్,నాగరాజు, మహేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ ఉద్యోగులకిచ్చిన హామీలు అమలు చేయాలి

- **తెలంగాణ అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మీ**

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జిల్లా సీఐటీయూ కార్యాలయంలో జరిగిన అంగన్వాడీ ఉద్యోగుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో అంగన్వాడీ ఉద్యోగులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చాలామందికి మధ్య మధ్యలో వేతనాలు రాలేదని,రూమ్ రెంట్ల సమస్య కూడా తీవ్రంగా ఉందని తెలిపారు. షరతులు పెట్టడంతో పాటు ప్రతినెల వేతనాలు ఇవ్వక పోవడం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బీఎల్ఓ డ్యూటీలు, అదనపు పనులు, సర్వేల వల్ల పనిభారం పెరిగి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో ఐసిడిఎస్ నిర్వహించటం సాధ్యం కావట్లేదన్నారు. ఐసిడిఎస్ కు నష్టం జరుగుతుందని ఇంకా అనేక సమస్యలు అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జనవరి నెల వేతనాలు ఇంకా రాలేదన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను జిల్లాలో ఉన్న అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఏకలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు, అంగన్వాడీ ఉద్యోగులు రజిత, లింగమ్మ, సంతోష, మంజుల, హుస్సేనీ, సైదమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- **కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

నవతెలంగాణ-చిలుకూరు

ప్రతి గీత కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు భయ్యా రాములో కళ్ళ గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కుతుండగా మోకుజారి కిందపడి చనిపోవడంతో బుధవారం అతని కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం చెక్కును అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కొన్ని రోజుల కింద భయ్యా రాములు కల్లుగీత కార్మికుడు చనిపోవడంతో తాడే కార్పొరేషన్ నుంచి మంజూరైన చెక్కును రాములు భార్య రమణకు అందించా మన్నారు. ప్రభుత్వం గీత కార్మికుల కోసం ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని కల్లుగీత కార్మికులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీతకార్మిక సంఘం చిలుకూరు మండల అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వట్టికూటి నాగయ్య, బెల్లంకొండ రామస్వామి ,పారేపల్లి నాగేశ్వరావు,బయ్యా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





తొలి సోషలిస్టు రాజ్య స్థాపకుడు లెనిన్

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు**

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రపంచంలో మొట్ట మొదటిసారిగా కార్మిక వర్గ నాయకత్వాన సోషలిస్ట్ విప్లవం సాధించిన రథసారథి లెనిన్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కమ్యూనిస్టు ప్రణాళిక ఆవిర్భవించిన రోజైన ఫిబ్రవరి 21 న రెడ్‌బుక్ డే సందర్భంగా బుధవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో లెనిన్ ఓ విప్లవ ఆయుధం అనే పుస్తకం పై యాదగిరిరావు మోడ్రేట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా ఆచరిస్తూ బూర్జువావర్గంపై విప్లవబావుట ఎగరవేసిన గొప్ప వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. 1917లో రష్యా విప్లవంతో ప్రపంచలో అనేక దేశాలు వలస పాలన పైన విముక్తి సాధించాయని ఆయన పేర్కొన్నారు. 1917 రష్యా విప్లవంతో ప్రపంచంలో మూడో వంతు జనాభా సోషలిస్టు వ్యవస్థ కింద కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుందని ప్రభుత్వ రంగాన్ని బలహీన పరిచి ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. పెట్టుబడిదారీ వర్గం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు ఉద్యమాలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,చెరుకుఏకలక్ష్మి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా నాయకులు వేల్పుల వెంకన్న,పులుసు సత్యం,దండా వెంకటరెడ్డి వీరబోయిన రవి,రాంబాబు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలలో అధికారుల పాత్ర కీలకం

- **కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లోక్‌సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను, బాధ్యతలను ఎన్నికల నిబంధనప్రకారం నిర్వహించాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 18 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎంసీసీ నోడల్ అధికారిగా సతీష్‌కుమార్, మాన్‌పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జెడ్పీ సీఈఓ అప్పారావు, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్‌గా జి.శ్రీధర్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్ ఫర్ ట్రాన్స్‌పోర్టు మేనేజ్మెంట్ జిల్లా రవాణా అధికారి సురేష్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్ ఫర్ స్వీప్ జిల్లా విద్యాశాఖ అధికారి కే.అశోక్, లా అండ్ ఆర్డర్ నోడల్ ఆఫీసర్‌గా అడిషనల్ ఎస్పీ ఎం.నాగేశ్వరరావు, నోడల్ ఆఫీసర్ ఈవీఎం మేనేజ్మెంట్ పి రాములు సివిల్ సప్లై డిఎం, నోడల్ ఆఫీసర్ ఫర్ కమ్యూనికేషన్ ప్లాన్ వెబ్ కాస్టింగ్ కే సురేష్ కుమార్ డిస్ట్రిక్ట్ పంచాయతీరాజ్ ఆఫీసర్, నోడల్ ఆఫీసర్ ఫర్ అబ్జర్వర్స్ ఆర్ లంసా నాయక్ డిస్ట్రిక్ట్ ప్రొఫెషనల్ ఎక్సైజ్ ఆఫీసర్‌గా నియమించడం జరిగిందన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్, దివ్యంగా ఓటర్లు, హోం ఓటింగ్ విధానం బాగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఓటు ప్రాధాన్యత ఓటు హక్కు పై కళాశాలలో ఉన్నత విద్యాసంస్థలలో స్వీప్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని స్వీట్ నోడల్ ఆఫీసర్ అశోక్ కుమార్కు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సి- విజిల్, ఫిర్యాదుల స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నియమింపబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఈవీఎంస్,కర్చుల నమోదు వివరాల గురించి విప్పర్ల రమేష్ వివరించారు,పోలింగ్‌స్టేషన్‌లో మౌలిక వసతులు , స్విప్,మాన్‌పవర్ పై వేంకటేశ్వర్లు,పోస్టల్ ఓటింగ్, పోలింగ్ మేనేజ్మెంట్,రవాణా పై శ్రీనివాసరావు పిపిటి ద్వారా నోడల్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు ట్రైనింగ్ మేనేజ్మెంట్ న్యూమోడల్ అధికారి శ్రీధర్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు విప్పర్ల రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నోడల్‌అధికారులు పాల్గొన్నారు.



ప్రజా వైద్యశాలకు భూమిని కేటాయించాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మఠంపల్లి మండలంలోని సిమెంట్ పరిశ్రమల సహకారంతో ప్రజావైద్యశాలకు అవసరమైన భూమిని మఠంపల్లి గ్రామం పెదవీడు సరిహద్దులో ఐదెకరాల భూమిని కేటాయించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి పలు వురు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు సాముల శివారెడ్డి మాట్లాడారు. ఈ ప్రాంతంలో ప్రజావైద్యశాల ఏర్పాటు చేయడం వల్ల మఠంపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజలకు,సిమెంట్ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు స్థానికంగా అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ఆర్డీవో పరిశీలించి భూ కేటాయింపునకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగసాని ఎల్లారెడ్డి,కరీం, చిలక కిషోర్,ఆదినారాయణ, శ్రీనివాస్,రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

- **జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జానపాటి కృష్ణయ్య**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

విద్యార్థులు మంచి సత్ ప్రవర్తనతో ఉండి ఉన్నత శిఖరాల అధిరోహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జనపాటి కృష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వార్షికోత్సవ వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉత్తమ పౌరులుగా సమాజంలో గొప్ప వ్యక్తులుగా రాణించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. రానున్న వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రస్థాయిలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థి, విద్యార్థులకు సూచించారు. కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు లింగం అర్థశాస్త్రంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా నగదు బహుమతిని అందజేశారు. వార్షికోత్సవ సందర్భంగా క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తాహెర్ పాషా, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోలి పద్మ, పాపయ్య, రేణుక, ఆంధ్రయ్య, రమణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, కవిత, లింగం, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్, నవీన్, చీకూరి కృష్ణ, లలిత, వెంకటకృష్ణ, ప్రతాప్, రమేష్, లక్ష్మయ్య, జ్యోతి, గోపమణి, రవికుమార్, రమేష్, వీరయ్య, నాగలక్ష్మి, అధ్యాపకేతర్లు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చివ్వెంల

తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణయ్యను బుధవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ వెన్న మధుకర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ బీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు యల్కపల్లి వెంకన్న,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరబోయిన సైదులుయాదవ్,మాజీ ఎంపీటీసీ గోగుల శ్రీను,వట్టిఖమ్మంపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోగుల ఈదయ్య, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలఅధ్యక్షులు బానోత్‌మహేందర్‌నాయక్, కాంగ్రెస్ సోషల్ మీడియా మండలకోఆర్డినేటర్ వీరబోయిన మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి విద్యార్థి ఉన్నతలక్ష్యంతో ముందుకు సాగాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చనీ శ్రీ విద్యా భారతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి మల్లయ్య పాఠశాల డైరెక్టర్ ఎండి నసీరుద్దీన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతలక్ష్యంతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివినప్పుడే సమాజంలో ప్రత్యేకగుర్తింపు లభిస్తుందన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రమ శిక్షణతో చదవాలన్నారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, మంత్రులుగా ,ప్రజాప్రతినిధులుగా పాత్రలు నిర్వహిస్తూ తమ పాత్రల్లో జీవించి పలువుర్ని అబ్బురపరిచారు. ముఖ్యంగా విద్యార్థి ఉపాధ్యాయులు తరగతి గదులలోకి ప్రవేశించి సంబంధిత పాఠ్యాంశాన్ని బోధించి వారిని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టిన విధం చాలా చక్కగా పాత్రల్లో జీవించారు. ముఖ్యంగా మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై భారీ కాన్వాయలతో రాష్ట్రపతి ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రులు పర్యటించడంతో పాటు మహనీయుల విగ్రహాలకు పూలమాలలేసి ప్రసంగాలు చేయడం పలువురి చూపరులను ఆకట్టుకుంది. భారత రాష్ట్రపతిగా ఎల్.గీతిక, ఉపరాష్ట్రపతిగా ఎస్.ప్రసన్న, ప్రధానమంత్రిగా వడ్లకొండ వైష్ణవి,కేంద్ర హోమ్ మినిస్టర్‌గా గోరోజు కుసుమ,ఆర్థిక శాఖమంత్రిగా కే శ్రావణి, వైద్యశాఖమంత్రిగా ఎం.యశ్వంత్, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా ఎండి ఆయేషా ఆలం, గవర్నర్‌గా శ్రీ నిషిత, ముఖ్యమంత్రిగా పి హర్షిత,ఉపముఖ్యమంత్రిగా అంబటి హర్షిత, ఐటీ మినిస్టర్‌గా ఎల్.హరిత,పార్లమెంట్ సభ్యుడిగా జి.శ్రీకాంత్, శాసనసభ్యుడిగా పి.చంద్రశేఖర్, ప్రిన్సిపాల్‌గా జి.తేజస్విని, కరస్పాండెంట్‌గా ఎల్.చందన, డాక్టర్‌గా ఎల్.సిద్ధు తమ తమ పాత్రలను విద్యార్థులు ఘనంగా పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కోట వెంకట గోపాల్, ఉపాధ్యాయులు అంబటి రమేష్, సురేష్,.ఈరోజి గోపాల్‌రావు,సరిత,సంధ్య, స్వప్న ,అనిత,రాధా, ఉమా,సునీత, పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణం లోని తేజ కాలేజ్ అఫ్ ఫార్మసీలో బుధవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సీ ఈ వో యస్ యస్ రావు మాట్లాడుతూ తెలుగుభాష తేనెలొలికే తీయనైన మధుర భాష అని, ప్రతి ఒక్కరూ అన్యభాషలు నేర్చుకొన్నప్పటికి మాతృభాషను మర్చిపోవద్దు అని,ప్రభుత్వాలు మాతృబాష పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అమ్మ గోరు ముద్దలోని తీయదనం,నాన్నలాలనలోని బతుకు పాఠం,గురు జ్ఞాన బోధనలోని క్రియా శీలత తెలుగు అని ,తెలుగులోనే మాటడుదాం, తెలుగు విలువలు కాపాడుదామన్నారు. అన్నారు. ఈ సందర్భంగా కొన్ని అంశాల మీద పూర్తిగా తెలుగులో మాట్లాడిన ఐదుగురు విద్యార్థులు బి.మౌనిక,యస్ శాలిని,కే.మనీషా,మమత,దీపక్ లను సీఈఓ ఎస్ఎస్.రావు అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | ఫిబ్రవరి 22, 2024 | www.navatelangana.com

విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయండి



బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కన్నె కంటి వెంకటేశ్వర చారి

నవతెలంగాణ-రామన్నపేట

నేడు పట్టణ కేంద్రంలో నిర్వహించే బీజేపీ విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, పిఏసిఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర చారి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో నిర్వహించే రోడ్ షోలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు.

14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భువనగిరి మండలంలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీర మల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డిలు హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి, ముత్తిరెడ్డిగూడెం ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, అదనపు డిఆర్డిఓ సురేష్, ఏపీడి శ్యామల చందు, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ టి ఎం అంజద్ అలీ, ఎస్ ఆర్ పి చెన్నకేశవ, ఏపీవో ఎంఎన్డి చండీ రాణి, యంపిఓ అనూరాధ దేవి, ఏవిఎం ఆదిత్య, ఏపీవో బాలస్వామి, ఈసీ రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకులు, డిఆర్పి, విఎస్ఏలు పాల్గొన్నారు.

ప్రభుత్వబడులను కాపాడాలి

● ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రభుత్వబడులను నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసన మండలి సభ్యులు అలుగు బెల్లి నర్సిరెడ్డి కోరారు. బుధవారం యాదగిరిగుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 27 వేల మండల పరిషత్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్నాయన్నారు. వీటిలో దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఈ పాఠశాలన్నిటిని సరైన రీతిలో అభివృద్ధి చేస్తే ఇంకా 20 లక్షల మంది విద్యార్థులకు చదువు చెప్పవచ్చని తెలిపారు. ఏ స్థాయి ప్రజా ప్రతినిధి అయిన ఏ స్థాయి అధికారైన వారి పర్యటనలో ఏదైనా ఒక ప్రభుత్వ బడిని సందర్శకులుగా వెళ్లి చూడాలన్నారు .ఆ పాఠశాలలో ఏమి చేస్తే తల్లిదండ్రులు విద్యార్థులను పంపుతారో పరిశీలించాలని కోరారు .ఆ చర్యలకు తీసుకోవడానికి అవసరమైన సూచనలు సలహాలు విద్యాశాఖకు గిరిజన సంక్షేమ శాఖకు పంపాలని తెలిపారు .జిల్లాల్లో కలెక్టర్లు చొరవ తీసుకొని డిఆర్డిఏ ద్వారా సమబావన సంఘాల మహిళలతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు ఎందుకు పంపించటం లేదో చర్చ చేయాలన్నారు .ఆ చర్చల్లో వచ్చిన సారాంశం ఆధారంగా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరే చర్యలు తీసుకోవాలని తెలిపారు .జిల్లా స్థాయిలో లేని వి విద్యాశాఖకు నివేదించాలని సూచించారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు ,యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఐలి హరిశంకర్ ,కె వెంకన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుల్లో అంతరాలు పోవడానికి కృషి చేయాలి..

భువనగిరిరూరల్:

చదువుల్లో అంతరాలు పోవడానికి, ప్రభుత్వ బడులు నిలబడుటకు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్, సర్పంచ్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నుండి చీఫ్ సెక్రెటరీ వరకు అధికారులు తమ వంతు కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. బుధవారం భువనగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులంటే, ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ పాఠశాలలు మొత్తం ఇరవై ఏడు వేల పైగా ఉన్నాయని, వీటిలోనే దాదాపు ఇరవై లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ పాఠశాలల్ని సరైన రీతిలో అభివృద్ధి చేస్తే, ఇంకనూ ఇరవై లక్షల మంది విద్యార్థులకు చదువు చెప్పవచ్చని, ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు అందరూ పాఠశాలలను పర్యవేక్షించాలని సూచించారు. ఆ పాఠశాలలో ఏమి చేస్తే తల్లిదండ్రులు విద్యాశాఖకు సలహాలు ఇవ్వాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకొని, డిఆర్డిఏ ద్వారా సమభావన సంఘాల మహిళలతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలను కనీసం 75 నుండి 100 మంది విద్యార్థులుండే విధంగా రీ-ఆర్గనైజ్ చేసి తరగతికొక గది, తరగతికొక టీచర్, ప్రధానోపాధ్యాయుడు,సర్వీసు పర్సన్ యుండే విధంగా ఏర్పాట్లు చేయాలి. ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 150 మంది విద్యార్థులకు ఒక సర్వీసు పర్సన్ ఉండే విధంగా నియామకాలు చేయాలనీ, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6, 7 తరగతులలో ఎన్రోల్మెంటు చాలా తక్కువగా



ఉంటుంది. ఉన్నత పాఠశాలలన్నింటిలో కంప్యూటర్ లాబ్ ఏర్పాటు చేసి, ప్రత్యేక ఉపాధ్యాయుని నియమించాలి. పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసి, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలన్నింటిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి. మండల విద్యాధికారులు ఉప విద్యాధికారుల పోస్టులు మంజూరు చేసి, భర్తీ చేయాలి. పాఠశాలకు కరెంట్ బిల్ ఇతర అవసరాలకు గ్రాంట్ విడుదల చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి ఆగిపోయిన బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని మీడియా సమావేశం సందర్భంగా ప్రభుత్వానికి సూచిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు సంగు వనిత, కార్యదర్శి కే రాజగోపాల్, మండల అధ్యక్ష కార్యదర్శులు మురళి,సోమ సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అనిల్ కుమార్‌యాదవ్ ఎన్నికకు బీర్ల మద్దతు



నవతెలంగాణ-ఆలేరు టౌన్

రాజ్యసభ సభ్యుడిగా అనిల్ కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికవగా, ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మద్దతు తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో జరిగిన ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి సర్టిఫికెట్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అసెంబ్లీ ఎన్నికల్లో గొల్ల కురుమలు 99శాతం ఓటు వేసి గెలిపించారన్నారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గొల్ల కురుమలు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి,జాతీయ అధ్యక్షుడు ఖర్గే కి,భావి ప్రధాని రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,గొల్ల కురుమలు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,గొల్ల కురుమలు కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే గొల్ల కురుమలు అభివద్ధి జరుగుతుందని గొల్ల కురుమలకు పెద్ద పీట వేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రాయగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్యలు ఆహ్వానించారు. ఈ నెల 23 నుంచి 27 వరకు వరకు జరుగు శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా రావలసిందిగా ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో మాజీ ఎంపీటీసీ హనుమంతు నాయక్, మాజీ ఉపసర్పంచ్ మేకల బాల, నరసింహ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ బొజ్జ ఏళ్లేష్, దాసరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం ఆయన పలు వార్డుల్లో సందర్శించారు. 11వార్డులోని పైప్ లైన్ లీకేజీ జరుగుతుండగా పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో పురపాలక సిబ్బందితో కలిసి మాట్లాడారు. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారామచంద్రస్వామి దేవాలయం, లింగోజిగూడెం శివమహా దేవాలయ కమిటీ అధ్యక్షులుగా బొబ్బిళ్ళ మురళి బండమీది ఎల్లయ్య ఎన్నికయ్యారు. బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. చౌటుప్పల్ శ్రీ సీతారామచం ద్రస్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులుగా బొబ్బిళ్ళ మురళి సభ్యులుగా కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం,పోలోజు శ్రీలత, తూర్పాటి నరసింహ లను ఎన్నుకున్నారు. లింగోజిగూడెం శివమహా దేవాలయ కమిటీ అధ్యక్షులుగా బండమీది ఎల్లయ్య సభ్యులుగా బాతరాజు యాదయ్య, మంధోరి నరేష్, బోసి అన్నపూర్ణ, బాతరాజు స్వామిలను నియమించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, అంతటి బాలరాజుగౌడ్, పాలడుగు వెంకటేష్ గుప్తా, ఊదరి నరసింహ, చంద్రయ్య, లింగస్వామి, సాయిలు, దయాకర్ రెడ్డి, శ్రీకాంత్, ఏసు, వెంకట్ రెడ్డి, వెంకటేష్ యాదయ్య, గోపాల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఘనంగా, వైభవోపేతంగా కన్నుల పండుగ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామి వారికి రుద్రాభిషేకం, మంగళ స్నానాలు, విశేష అలంకరణ, ఎదురుకోలోత్సవం, మూల మంత్రము, హోమం కార్యక్రమాల అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం ఏళ్ల రాజశేఖర్ రెడ్డి, బోడే శ్రీనివాసరెడ్డి, పల్లె మల్లికార్జున్ రెడ్డి, పాండు యాదవ్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 22న పరివార దేవతల మూల మంత్ర హోమాలు, చండీ హోమం, రుద్ర హోమం, మహా పూర్ణాహుతి హారతి, తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏళ్ల రాజశేఖర్ రెడ్డి, ఏళ్ల నాగమణి, రాపోలు రమేష్, అంజయ్య, తదితరులు ఉన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

మున్సిపాలిటీ సమస్యలు పరిష్కారం

● మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ పట్టణంలో రత్నానగర్ 17వ వార్డులో నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వార్డు సిపిఐఎం ఫ్లోర్ కౌన్సిల్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం బోరు వేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎండ త్రివతను దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య తలెత్తకుండా ఎక్కడ సమస్య ఉన్నా సత్వరమే స్పందించి సమస్యను తీరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ కాలనీవాసులు డొంకల యాదగిరి, జాఫర్, ఖాదర్, గనిమియా పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

వేసవికాలం దష్ట్యా గ్రామీన ప్రాంతాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవాలని ఎంపీపీ, గంధ మల్ల అశోక్ చెప్పారు. ఆలేరు మండల కేంద్రంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్పంచుల స్థానంలో వచ్చిన ప్రత్యేక అధికారులు నిత్యం గ్రామాలను సందర్శించి ప్రజలతో సమస్యల పరిష్కారం కొరకు పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. వివిధ శాఖల పనితీరుపై చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీఓ ఎంఎ సలీం, ఏడిఏ వెంకటేశ్వరరావు, ఏపిఎం ఆర్.మీనా, సూపరిండెంట్ వెంకటరమణ, ఎంపీటీసీలు భత్తుల నరేందర్ రెడ్డి, ఆరె ప్రశాంత్, భాకి లక్ష్మికో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, వివిధ శాఖల అధికారులు, మాజీ సర్పంచులు, గ్రామ సెక్రెటరీలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈ నెల 22న గురువారం ఉదయం 10:30 గంటలకు భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో సద్గురు సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కృష్ణన్ ఒకప్రకటనలో తెలిపారు. అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మాతృభాష ప్రాముఖ్యతపై ప్రదర్శన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాతృభాషను మరవొద్దంటూ, మాతృభాష ప్రాముఖ్యతను వివరిస్తూ మండలంలోని రాఘవపురంలో బుధవారం విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. రాఘవాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మాతభాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భోజన విరామ సమయంలో అమ్మ భాష ప్రాముఖ్యతను తెలుపుతూ నన్ను మరవొద్దు అంటూ ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ 'అ' ఆకారంలో విద్యార్థులు కూర్చొని అమ్మ భాషపై తమ మక్కువను చూపారు. ఏ భాషను నేర్చుకున్నా అమ్మ భాషను మరవొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం పరెడ్డి సుచరిత, ఉపాధ్యాయుల హరికిషన్, భాస్కర్, సుదర్శన్ విద్యార్థులు పాల్గొన్నారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో పాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా, రాజకీయ నాయకులుగా మారి తమ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, లతా, ఎస్ఎంసి చైర్మన్ కవిడే మహేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ చైర్మెన్‌ను కలిసిన ఓబీసీ సెల్ నాయకులు

నవతెలంగాణ-భువనగిరి

హైదరాబాద్‌లోని హజ్ హౌస్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న అజ్మతుల్లా హుస్సేన్‌ని పూలమాల శాలువాలతో భువనగిరి కాంగ్రెస్ అనుబంధ సంఘ నాయకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో అనేక వక్ బోర్డు ఆస్తులు కబ్జా కు గురి అయ్యాయి వాటి పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ మరియుమాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి పసియోద్దీన్, ఎండి సుల్తాన్, మచ్చ రాజు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు అధ్యాపకులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు ట్రెడిషనల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్స్, క్యాట్ వాక్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్‌బి మల్లేశం, శ్రవణ్ కుమార్, శ్రీకాంత్, శంకర్, రమేష్, పట్టాభి, స్టీఫెన్, ప్రసన్నారెడ్డి, మౌనిక, మధు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

పట్టణంలో బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఏఎస్ఆర్ గార్డెన్‌లో మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన తిరుపల్లి చక్రిధర్ రెడ్డి,ప్రకాష్ గార్డెన్ లో కల్లెపు అడివయ్య కుమారుని వివాహ వెడుకలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వాదించరు. ఈ కార్యక్రమంలో మూటకొండూరు జడ్పీటీసీ పల్లె వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ జుకంటి రవీందర్, గ్యాదపాక నాగరాజు, దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో మహాత్మ జ్యోతి పూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడిని పరీక్షల్లో జయించడంపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి మదుసుధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడి కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాఠ్యపఠనం లో తీసుకోవలసిన మెలకువలు, టొబాకో ఉత్పత్తులపై నిషేధము, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పల్లె దవాఖాన డాక్టర్ మురళీమోహన్, సత్యనారాయణ, ఇస్టర్ రాణి, సురేష్ కుమార్, వసుధ రమాదేవి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్




నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఆక్రమణలనుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చెరువుని తక్షణమే ప్రభుత్వం బస్వాపురం ప్రాజెక్టు నుండి పిలాయిపల్లి కాలువ ద్వారా చౌటుప్పల్ చెరువుని గోదావరి జలాలతో నీరు అందించి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఎండి పాషా అధ్యక్షత బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా తంగడపల్లి చెరువులోకి చర్లగూడెం ప్రాజెక్టు ద్వారా నీటిని అందించి త్రాగు సాగునీరు సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న సమస్యలు అంగడి ప్రదేశం,గాంధీ పార్క్,మినీ ఇండోర్ స్టేడియం సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సర్వేనెంబర్ 114 ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ నాయకులు ఆకుల ధర్మయ్య బత్తుల దాసు, పి.ధర్మారెడ్డి భావండ్లపల్లి స్వామి, చికూరి ఈదయ్య బొడ్డు అంజిరెడ్డి, ఉష్కాగుల శ్రీనివాస్, తూర్పునూరి మల్లేష్, చిలువేరు జంగయ్య, బొమ్మకంటి కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డుకు ఎంపిక పట్ల హర్షం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ నాయకుడు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా ఇటీవల రూపొందించిన 'యూనిటీ ద మాన్ ఆఫ్ సోషల్ జస్టిస్' ఎక్స్పెరిమెంటల్ చిత్రం అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్-2024 అవార్డ్స్‌కి ఎంపికయ్యింది. అవార్డుకు ఎంపిక పట్ల చిత్ర దర్శకుడు, నిర్మాత హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫెస్టివల్‌లో ప్రపంచవ్యాప్తంగా 750కి పైగా చిత్రాలు పోటీలో నిలవగా భారతదేశం నుండి 361 చిత్రాలు వచ్చాయి. ఈ పోటీల్లో 25 చిత్రాలను అవార్డ్ కేటగిరీలో ఎంపిక చేసినట్టు నిర్వాహకులు వెల్లడించారు. మార్చ్ 11 నుండి 14 వరకు ముంబైలోని కంబల్ల హల్‌లో ఎంపికైన చిత్రాల ప్రదర్శన, అవార్డ్స్ పురస్కార కార్యక్రమం జరగనుందని చిత్ర నిర్మాత చిరందాస్ ధనుంజయ తెలిపారు. అంతర్జతీయ స్థాయిలో గుర్తింపు రావటం చాలా సంతోషాన్ని కలిగించిందని చిత్ర దర్శకుడు బడుగు విజయ్ కుమార్ తెలిపారు. కాగా ఈ పురస్కారాన్ని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి అంకితం ఇస్తున్నామని, అదేవిధంగా ఈ చిత్రానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్‌లో ఈ చిత్రానికి మరిన్ని పురస్కారాలు వస్తాయని నిర్మాత ధనుంజయ ఆశాభావం వ్యక్తం చేశారు.

మోదీని మరోసారి ఆదరించేందుకు ప్రజలు సిద్ధం

● మాజీ మంత్రి ఈటల రాజేందర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం పురోగతి సాధించిందని మళ్లీ ఆయననే ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం యాదగిరిగుట్టలో నిర్వహించిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు హామీలు ప్రకటించిందన్నారు. ఇప్పుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి వాటిని తీర్చేందుకు కేంద్రం చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం పురోగమిస్తుందన్నారు. ఇండియా కుటమితో కాంగ్రెస్ పార్టీ వస్తుందని ఆశలు పడుతున్నారని అందులో బ్లాక్మెయిల్ పార్టీలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రస్తుత అధికార పార్టీ ఎన్నికల ముందు మేడిగడ్డపై సిబిఐ విచారణ చేపిస్తామని,చెప్పి గెలిచాక మాట మార్చారన్నారు.కృష్ణాజిల్లాలపై అధికార ప్రతిపక్షాలు నాటకమాడు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిమాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బిజెపి నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి ,కాసం వెంకటేశ్వర్లు, పాశం భాస్కర్, దాసరి మల్లేశం, స్థానిక నాయకులు రాఘవులు నరేందర్ రచ్చ శ్రీను కాదురి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి ఎంపీడీవో కార్యాలయంలో విద్యారంగ సమస్యల పరిష్కారం చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వం లాగా కొత్త ప్రభుత్వం ఆ పద్ధతిని అనుసరించవద్దని విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7,492 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల పెండింగ్లో ఉన్నాయని వారన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లేక విద్యార్థులు చాలా ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. పేరుకు జిల్లా కేంద్రమైనప్పటికీ ఉన్నత విద్యకు సంబంధించిన విద్యా కేంద్రాలు లేవని వారన్నారు. జిల్లా కేంద్రానికి 10 మండలాలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు చదువుల రిత్యా జిల్లా కేంద్రానికి వస్తుంటారు. ప్రభుత్వ విద్య కేంద్రాలు లేక ప్రైవేటు కళాశాల్లో చదువుతున్న పరిస్థితి ఉన్నదని వారన్నారు. ఉన్నత విద్య కోసం వేరే జిల్లాలకు ప్రయాణం చేస్తున్నారని వారన్నారు. జిల్లా విద్యారంగ సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని వారన్నారు. ఈ ప్రభుత్వం దృష్టికి ఈ విద్యారంగా సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్, పట్టణ ఉపాధ్యక్షులు ఎం డి నేహాల్, పట్టణ నాయకులు అజయ్, లక్ష్మణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం ఫిబ్రవరి 22. 2024 www.navatelangana.com

ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటకు నూతన ఎక్సైజ్ సీఐగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన బాలాజీ నాయక్‌ను కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సిఐ కార్యాలయంలో స్వాగతం పలికి సన్మానించారు. అలాగే బదిలీపై వెళ్తున్న నాగలతకు వీడుకోలు పలికారు. కల్లుగీత కార్మికుల సంక్షేమానికి చొరవ చూపాలని, గీత కార్మికుల సమస్యల పరిష్కారం కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బావడ్లపల్లి బాలరాజు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బత్తుల లక్ష్మయ్య గౌడ్, కూనూరు మల్లేశం, పులి బిక్షం, చౌటుప్పల్ మండల నాయకులు మారగోని అశోక్ గౌడ్, మాల్లేగోని లక్ష్మయ్య, పల్సం అంజయ్య గౌడ్, మారగోని పెద్దులు, గౌడ్ పల్లె సత్యం పాల్గొన్నారు.

మాతృభాషను కాపాడుకుందాం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మాతృభాషలో విద్యాభ్యాసం బలమైన జ్ఞానపునాదులను వేస్తుందని, మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రముఖ సాహితీవేత్త ఎంవీ రఘువీర్ ప్రతాప్ అన్నారు.బుధవారం సిలివేరు సాహితీ సేవా కళాపీఠం ఆధ్వర్యంలో స్థానిక ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. కళాపీఠం అధ్యక్షులు సిలివేరు లింగమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంవి రఘువీర్ ప్రతాప్ మాట్లాడుతూ ఇంజనీరింగ్, వైద్య విద్య వంటి సాంకేతిక చదువులు కూడా మాతృభాషలో రావాల్సిన అవసరం ఉందన్నారు.జపాన్,జర్మనీ లాంటి దేశాల్లో మాతృభాషలో విద్యను అభ్యసిస్తూనే ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలబడుతున్నారన్నారు.పరభాషలు నేర్చుకున్నప్పటికీ మాతృభాషను విస్మరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కవులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, మహమ్మద్ హసేన, యర్ర దేవదానం, వల్లాల అచ్చయ్య పరంధాం, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, కోమటి మధుసూదన్, దాసరి లింగ స్వామి, దాసోజు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు జనరల్ రిజర్వేషన్ ఖరారు

- మార్కెట్ చైర్మెన్ పదవిపై ఆశావహుల ఆశలు
- ప్రచారంలో వేణారెడ్డి, భాస్కర్‌ల పేర్లు
- దామన్న ఆశీస్సులు ఎవరికో

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరుగాంచిన సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి కోసం ఆశావహుల మధ్య పోటీ తీవ్రతరం కానున్నది.పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొన్నేండ్లుగా పదవుల కోసం ఎదురు చూస్తున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి.కాగా గతంలో జనరల్ మహిళా రిజర్వేషన్‌గా ఉన్న సూర్యాపేట మార్కెట్ చైర్మెన్ పదవీ రొటేషన్ పద్ధతిలో జనరల్‌గా మారింది.కాగా జిల్లాలోని మార్కెట్ల వారీగా రిజర్వేషన్లను పరిశీలిస్తే...కోదాడ ఎస్సీ మహిళగా మారగా తుంగతుర్తి మార్కెట్ ఓసి జనరల్ గా తిరుమలగిరి ఓసి





మహిళగా,నేరేడుచర్ల బీసీ మహిళగా హుజూర్‌నగర్ మార్కెట్ ఓసి మహిళా గా రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ఆయా మార్కెట్లకు ప్రభుత్వం ఉత్తర్వులను పంపినది. సూర్యాపేట జనరల్ కావడంతో పార్టీలో భారీగా ఆశావహులు చైర్మెన్ పదవి కోసం ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది. ఇదిగాక పార్లమెంట్ ఎన్నికల కాలం కాబట్టి షెడ్యూల్‌కు ముందే కమిటీలను ప్రభుత్వం భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఎంపీ ఎన్నికల సమయంలో నాయకులతో పాటు ప్రతి కార్యకర్త సేవలు పార్టీకి అవసరం ఉంటుంది. ఇప్పటికే జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల రాజకీయ వేడి రాజుకుంటుంది.ఈ నేపథ్యంలో పదేండ్లుగా కష్టకాలం నుండి ప్రస్తుతం వరకు తనను నమ్ముకొని ఉన్న వారికి మాజీమంత్రి దామోదర్‌రెడ్డి ప్రధాన ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా తన ఎన్నికల సమయంలో వివిధ పార్టీల నుంచి పార్టీలో చేరిన వారికి తగిన న్యాయం చేయాలని భావిస్తే మాత్రం మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎంపికలో దామోదర్‌రెడ్డి తీసుకునే నిర్ణయం నియోజకవర్గంలో సర్వత్రా ఆసక్తి నెలకొనే అవకాశం ఉంది.ఇంతకీ ఆర్డీఆర్ ఆశీస్సులు ఎవరికి ఉన్నాయి..? ఎవరికి చైర్మన్ పదవి వరించబోతుందనే ప్రశ్న మాత్రం ఆశావహుల్లో ఉత్కంఠను రేపుతోంది.సాధారణంగా జనరల్ కోటా అనగానే అగ్రవర్ణాల వారు పోటీలో నిలవడం సహజం. దానికి అనుగుణంగానే నియోజకవర్గంలోని కొందరు ముఖ్యనాయకులు తమఅదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.అందుకోసం ఎవరి ప్రయత్నాల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అయితే ఈ సారి పోటీలో ఉన్న వాళ్ళు తప్పకుండా తమకే చైర్మన్ పదవి దక్కుతుందని పార్టీ అభివృద్ధి కోసం తాము చేసిన కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని చెబుతున్నారు.ఇదిలావుండగా 40 ఏండ్లుగా దామోదర్‌రెడ్డితో ట్రావెల్ చేస్తున్న కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ మాత్రం ఇంతవరకు ఎలాంటి నామినేటెడ్ పదవులను ఆశించలేదు. దామన్న ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా కొనసాగిన సమయంలో కూడా వారు మాత్రం ప్రత్యక్ష, పరోక్ష పదవులను పొందలేదు. కాగా కాలక్రమంలో వారిద్దరు కూడా అప్పటి నుండి ప్రస్తుతం వరకు తమ జీవితాన్ని దామన్న కోసమే వెచ్చిస్తున్నారు.కాగా మార్కెట్ చైర్మెన్ పదవి వేణారెడ్డి, భాస్కర్‌లలో ఎవరో ఒకరు తీసుకునే అవకాశం ఉందని నియోజకవర్గంలో ప్రచారం సాగుతోంది. ఇందుకనుగుణంగా వారి అభిమానులు కూడా కాబోయే మార్కెట్ చైర్మన్ లు అంటూ వేర్వేరుగా సోషల్ మీడియాలలో పోస్టింగ్‌లు పెడుతున్నారు.కాగా వారి మనస్సులో ఏముందో మాత్రం తేలాల్సి ఉంది.మరి ఈ నేపథ్యంలో పరిశీలిస్తే...చైర్మెన్ పదవి కోసం కోతి గోపాల్‌రెడ్డి, కాకి కృపాకర్‌రెడ్డి, తూముల సురేష్,పట్టణ అధ్యక్షులు అంజద్‌అలీ,శనగాని రాంబాబుగౌడ్, మాడుగుల నవీన్,వాస రాజశేఖర్ ఎ పోటీలో ఉండే అవకాశాలు ఉన్నట్టుగా ప్రచారం సాగుతోంది. ఇందులో మాత్రం కొంతమంది తమ వంతుగా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది.ఇంకా ఆశావహులు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ దగ్గర పడుతున్న నేపథ్యంలో అందుకు ముందుగానే ప్రభుత్వం అన్నీ ప్రాంతాల్లో మార్కెట్ కమిటీ లను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.మరి ఈ నేపథ్యంలో పార్టీ అభివృద్ధితో పాటు దామన్న వెన్నంటే ఉన్న నాయకుల మధ్య తీవ్ర పోటీ ఉండే అవకాశం కనిపిస్తుంది.చైర్మెన్‌తో పాటు వైస్ చైర్మన్ కుర్చీ కోసం పోటీ పడే వారిలో ఆర్డిఆర్ అండ దండలు ఎవరికి ఉంటాయో అనే సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆశావహులు కూడా దామోదర్‌రెడ్డికి ముఖ్యులే అవ్వడంతో పదవి ఎంపిక చర్చనీయాంశంగా మారనున్నది.

హస్మిత మృతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు

నవతెలంగాణ-మోతె



సంక్షేమ బాలికల గురుకుల హాస్టల్ విద్యార్థి ఇరుగు హస్మిత మృతిపై సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలపరిధిలోని బుర్కచర్ల గ్రామంలో ఇరుగు హస్మిత కుటుంబసభ్యులను సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుగు హస్మిత మరణించడం చాలా బాధాకరమన్నారు.ఇటీవల సూర్యాపేట జిల్లాకేంద్రంలో వైష్ణవి అనే విద్యార్థినిఆత్మహత్య చేసుకుందన్నారు.ఈ విద్యార్థినుల మరణాలపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పందించకపోవడం విచారకరమని,విద్యార్థిని మరణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాల విద్యార్థినుల మరణాలపై సమగ్ర విచారణ జరిపి, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,ఆయా కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ హాస్టల్స్ సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి హాస్టల్‌లో నెలలో ఒక్కరోజు లీగల్ ఎయిడ్ న్యాయ సేవ సంస్థ న్యాయమూర్తులచే న్యాయ విజ్ఞాన సెమినార్ నిర్వహించాలన్నారు.నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కొండరాములు, నాగంమల్లయ్య, మహిళాసంఘం నాయకురాలు మట్టిపల్లి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుకు గడువు పెంపు

- అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు వచ్చే మార్చి 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు.బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో అదనపు ఎస్పీనాగేశ్వరరావుతో కలిసి మాట్లాడారు.జిల్లాలో అర్హులైన పట్టభద్రులు ఇంకా మిగిలి ఉన్న వారు మార్చి 14 వరకు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. అదేవిధంగా ఇప్పటివరకు జిల్లాలోని డివిజన్ల వారీగా ఇప్పటివరకు సూర్యాపేటలో 24039, కోదాడ 11167, హుజూర్ నగర్ 12085 మొత్తం 47291 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సూర్యాపేటలో 31 కేంద్రాలు, కోదాడ 22, హుజూర్‌నగర్ 18 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో 18 సంవత్సరాలు నిండి అర్హత్స్ ఉన్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 24 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురింపబడునని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల లో పోటీ అభ్యర్థులు ఖర్చు చేసే ధరల పట్టిక (రేట్ కార్డు) పై ఏమైనా సందేశాలు, సూచనలు ఉంటే పార్టీల ప్రతినిధులు అందించాలన్నారు.ప్రతిమూడునెలలకోసారి స్పెషల్ సమ్మరి నిర్వహిస్తాని తెలిపారు.పోలింగ్‌కేంద్రాల మార్పుపై పార్టీల నాయకులు చర్చించారు.తదుపరి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు సబంధించి వివిధ అంశాల్లో ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు దాదాపు 50 పైగా శిక్షణలు ఇచ్చామని, అలాగే నిర్దేశించిన సమయం నాటికి మరికొన్ని శిక్షణలు ఇస్తామన్నారు.జిల్లాలో వివిధ పార్టీల అధ్యక్షులతో పరిచయ కార్యక్రమం చేపట్టాలన్నారు.ఎన్నికల షెడ్యూల్ వెలుబడిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులోకి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరరావు, బీఆర్ఎస్ నుండి కరుణాకర్, బీజేపీ అబిడ్, సీపీఐ(ఎం) కోటగోపి, బీఎస్పీ స్టాలిన్,వైఎస్ఆర్‌సీపీ నుండి రమేశ్, ఎన్నికల డీటీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఈపీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



నవతెలంగాణ-భువనగిరిరూరల్

జాతీయ విద్యావిధానం-2020 (ఎన్ఈపీ)కి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఐదు కోట్ల సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని విజేత డిగ్రీ కళాశాల వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బట్టు రామచంద్రయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ హాజరై మాట్లాడారు. అణగారిన వర్గాలకు విద్యను దూరంచేసే నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, జిల్లా నాయకులు మారుపాక లోకేష్, రామ్ పాక చందు, విద్యార్థులు పల్లవి స్వాతి, ఉమా, రవళి, సంధ్య, మణికంఠ, సూర్యలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలంలోని గ్రామాలలో వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరి శర్మ కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సరీలలో ఉపయోగకరమైన మొక్కలను పెంచాలన్నారు. మొక్కలకు ప్రతి రోజు నీరు అందేవిధముగా చూడాలని చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. ప్రతి నర్సరీ లకు పచర్లను పెట్టి మొక్కలను సంరక్షించవలసినదిగా సూచించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులను చేయించి డిఎస్ఆర్ చేసి వాటి యొక్క ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్‌ని ఉపయోగించాలన్నారు. పారిశుధ్య నిర్వహణ ప్రతి రోజు సరిగ్గా నిర్వహించాలన్నారు. జనన మరణాల రిజిస్టర్‌లను తప్పకుండ రాయాలన్నారు. సమావేశంలో ఎంపిఓ వీరారెడ్డి, ఎస్ఏ భరద్వాజ్, ఈ పంచాయితీ సిబ్బంది. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్పీఆర్డీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-భువనగిరి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు మాటూరి బాలరాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్ అధ్యక్షతన నిర్మించిన సదస్సులో సంఘం గౌరవఅధ్యక్షులు మాటూరి బాలరాజు గారు మాట్లాడుతూ 2010 ఫిబ్రవరి 21న ఆవిర్భవించిన గత 14 సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో అనేక ఉద్యమాలు నిర్వహించే వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం కషి చేస్తుంది. అందం చేస్తున్న కషి అభినందనీయమని వారు కొనియాడారు. జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. పెన్షన్ రూ. 6000 లకు పెంచాలని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని వికలాంగుల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటి అమలు కోసం అవసరమైతే వికలాంగులంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు 21 నుండి 28 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయన్నారు. ఈ సందర్భంగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలని వారు జిల్లాలోని వికలాంగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి, కన్వీనర్ కొత్త లలిత, జిల్లా ఉపాధ్యక్షులు పాక వెంకటేష్, మురళి నాయక్ జిల్లా నాయకులు జోకు స్వామి కొండాపురం మనోహర ఉపేందర్ రెడ్డి, రంగా సంతోష్, గ్యార సరిత పాల్గొన్నారు.

అక్రమ దందాలపై ఉక్కు పాదం

- డీఎస్పీ రాజకుమార్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ డివిజన్లో అక్రమ దందాలపై ఉక్కు పాదం మోపుతానని డీఎస్పీ కె.రాజకుమార్ రాజు హెచ్చరించారు. నందిపాడు బైపాస్ వద్ద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో దానిని అరికట్టేందుకు బుధవారం ఆయా శాఖ అధికారులతో సందర్శించి చర్చించారు. పలు సూచనలు సలహాలు స్వీకరించారు. అనంతరం డిఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. డివిజన్లో రెండు నియోజకవర్గాలు ఉన్నాయని గంజాయి గంజాయి, పిడీఎస్ బియ్యం అక్రమ రవాణా పై ప్రత్యేక దష్టి పెట్టి అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. ఇతర ప్రాంతాల నుండి గంజాయి రవాణా కాకుండా గట్టి చర్యలు తీసుకుంటానన్నారు. డివిజన్లో గంజాయి నివారించేందుకు ప్రత్యేక దష్టి పెట్టినట్టు చెప్పారు. విద్యార్థులు నిరుద్యోగులు యువకులు గంజాయికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రధానంగా గంజాయి సరఫరా కాకుండా అరికడతామని చెప్పారు. అవసరమైతే పిడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలను నివారిస్తామన్నారు. ప్రధానంగా నార్కెట్పల్లి అద్దంకి బైపాస్ రోడ్డు వెంట చాలా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని వాటిని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నందిపాడు, రవీంద్ర నగర్, చింతపల్లి, ఈదులగూడెం చౌరస్తాల వద్ద వాహనాల స్పీడును తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రధానంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి వేళలో వాహనాలు నెమ్మదిగా వెళ్లే విధంగా స్టిక్కర్లు అంటించనున్నట్లు చెప్పారు. ఆయా జంక్షన్ ల వద్ద రబ్బరు పోల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహనాల రాకపోకలకు అడ్డంకిగా మారిన డబ్బాలు, ఇతర వ్యాపార సముదాయాలు, కంపచెట్లను తొలగిస్తామన్నారు. దూరం నుంచే స్పీడ్ బ్రేకర్ ఉన్నట్లు గా గుర్తించే విధంగా రోడ్డుకిరువైపులా రెడ్ లైట్లను ఏర్పాటు చేస్తామన్నారు. జంక్షన్ల వద్ద వాహనాల స్పీడును నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. డివిజన్ వ్యాప్తంగా శాంతి భద్రతలు కాపాడేందుకు కషి చేస్తానని, ఆదర్శ డివిజన్ గా మారెందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వీరస్వామి, టూ టౌన్ సీఐ నాగార్జున ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

- గోదాములను పరిశీలించిన డీఎస్ఓ, డీఎం

మిర్యాలగూడ:రేషన్ కార్డు దారులకు సకాలంలో రేషన్ బియ్యం ఇవ్వాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. మిర్యాలగూడ లోని బాపూజీ నగర్ లో ఉన్న బియ్యం గోదాములను సివిల్ సప్లై డిఎం నాగేశ్వరావుతో కలిసి బుధవారం ఆకస్మికంగా సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు ఈనెల 29వ తేదీలోపు బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. 29వ తేదీ నాటికి అన్ని రేషన్ దుకాణాలలో రేషన్ బియ్యం ఉండాలని సూచించారు. డీలర్లు కార్డుదారుల నుండి బియ్యం కొనుగోలు చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ కార్డుదారులు డీలర్ కు బియ్యం అమ్ముకోవద్దని సూచించారు. గతంలో ప్రతినెల 5వ తేదీన రేషన్ షాపులు తెరిచి బియ్యం ఇచ్చేవారని అలా కాకుండా మార్చి నెల నుండి ఒకటో తేదీ నుండి రేషన్ షాపులు తెరిచి బియ్యం ఇవ్వాలన్నారు. డీలర్లు సమయపాలన పాటించాలని కోరారు. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్, గోదాం ఇన్చార్జి సుధాకర్ ఉన్నారు.

ముగిసిన పదో తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నవతెలంగాణ-చిలుకూరు

పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్నల్ మార్కుల పరిశీలన నేటితో ముగిసినదని చిలుకూరు మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ఉన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురుకుల పాఠశాల ప్రైవేట్ గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఈనెల 19, 20, 21వ తేదీతో ముగిశాయని తెలిపారు.ప్రతి సబ్జెక్టుకు వంద మార్కులు ఉండగా వార్షిక పరీక్ష 80 మార్కులు కాగా ఫార్మేటివ్ అసెస్మెంట్ సగటున 20 మార్కులు కేటాయించారన్నారు.వీటిని విద్యార్థుల యొక్క ప్రతిస్పందన ప్రాజెక్టు పనిరాత స్లిప్‌టెస్ట్‌లలో వచ్చిన మార్కుల ఆధారంగా కేటాయించామన్నారు.ఈ కార్యక్రమంలో పరిశీలన బృందం సభ్యులు, గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్,ఆదినారాయణ, వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో రూ.2.47లక్షల తేడా

- నిధుల రికవరీకి నోటీసులు జారీ చేసిన అడిషనల్ డీఆర్డీఏ సురేశ్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



2022 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 2023 మార్చి 31 వరకు ఆర్థిక సంవత్సరంలో సుమారు 5 కోట్ల 19 లక్షల 54,71 రూపాయల పనులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్వహించగా, ఈ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించినట్లు అడిషనల్ డిఆర్డిఓ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సామాజిక తనిఖీ ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు 16 బృందాలుగా ఏర్పాటు సామాజిక తనిఖీ, నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ సభలో ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఆయా గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయా లేవా అని సోషల్ ఆడిట్ లో తనిఖీ చేశారు. భువనగిరి మండలంలోని 34 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో చేసిన పనులు, కొలతల వివరాలు, కూలీల పని దినాలు వారికి చెల్లించిన వేతనాలను , పనులను గుర్తించి, కొలతలను పరిశీలించారు. గ్రామాల వారిగా గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో వచ్చిన అభ్యంతరాలపై బుధవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం ప్రజావేదికను నిర్వహించారు. కూలీలకు నాలుగు కోట్ల 24 లక్షల 41 వేల 14 రూపాయలు, మెటీరియల్ వర్క్ ఒక కోటి 15 లక్షల పదమూడు వేల 57 రూపాయల పనులు నిర్వహించారు. కాగా ఈ పనులలో సామాజిక తనిఖీలు 2 లక్షల 47 వేల రూపాయల 844 పనులలో తేడా వచ్చింది. ఇందులో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ 1,44,796 రూపాయలు, టెక్నికల్ అసిస్టెంట్లు ఒక లక్ష 538 రూపాయలు, కంప్యూటర్ ఆపరేటర్ 144, పంచాయతీ కార్యదర్శులు 2366 రూపాయలు పనులలో తేడాలు రాగా, వాటిని పరిశీలించి వెంటనే రికవరీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పీటిసి సుబ్బురు బీరు మల్లయ్య భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీ ఓ అనురాధ దేవి, ఉపాధి హామీ ఎపిడి శ్యామల, ఎస్ టి ఎం అంజద్ అలీ, ఎస్ఆర్పి చెన్నకేశవ, ఎంపీటీసీలు బొక్క కొండల్ రెడ్డి, రాంపల్లి కృష్ణ, అంబుడ్స్ మెన్ వీరమల్లు, ఉపాధి హామీ ఏపీఎం ఆదిత్య, ఏపిఓ బాలస్వామి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

ఉమ్మడి మండలోని గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తానని దేవర కొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు.బుధవారం ఉమ్మడి మండ ంలోని చిలకమర్రి, బాలాజీనగర్ తండా,పీ.ఏ.పల్లి,అంగడి పేట, దుగ్యాల,వద్దిపట్ల,మేడారం, భీమన పల్లి,కేశంనేని పల్లి,గుడిపల్లి గ్రామపంచాయతీలలో రూ. 5లక్షల చొప్పున ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధుల క్రింద మంజూరైన సీ.సీ రోడ్ల కు శంకుస్థాపన చేశాసి మాట్లాడుతూ వేసవి దష్ట్య గ్రామాలలో ప్రజలకు త్రాగు నీటి,విద్యుత్ ,ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయనను గజమాల,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా,మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచులు, గ్రామ పంచాయతీల ప్పత్యేక అధికారులు,కార్యదర్శులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతో విద్యనభ్యసించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



విద్యార్థులు కృషి పట్టుదలతో విద్యను అభ్యసించాలని, ఇందిరా ప్రియదర్శిని అవార్డు గ్రహీత, డాక్టర్ తిరునగరి శ్రీనివాస్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం పద్మావతి గార్డెన్లో వీఆర్ జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. నవభారత్ డిగ్రీ అండ్ పిజి కాలేజ్ ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ మాట్లాడుతూ ప్రణాళికతో చదివితే పరీక్షల్లో ప్రతిభ కనబరిచ వచ్చని, క్రమశిక్షణతో మెలిగి గొప్ప స్థాయిలో నిలవాలని అన్నారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ కటకం వెంకట రామయ్య, దాసి శంకర్ ,ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప, వైస్ ప్రిన్సిపాల్ ఉప్పలి రాజు, అధ్యాపకులు పరుషరాములు, మానస, భాస్కర్, మధుసూధన్, వీరాచారి, సునంద,కమలాకర్, క్రిష్ణ ఉప్పాచారీ, రమేష్, జ్యోతి, ఇందిర, సింధు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు వేదిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఫిబ్రవరి 22, 2024 | www.navatelangana.com

విశ్వభారవిలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని అశోక్‌నగర్‌లో విశ్వభారతి పాఠశాలలో బుధవారం ఘనంగా సపరిపాలన దినోత్సవం నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులు అధికారులుగా పాత్రలతో అలరించారు. డీఈవోగా వాస సహస్ర, ఎంఈఓగా వర్షిత్ ప్రధానోపాధ్యాయులుగా అఖిల్ చక్కగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సీఈవో జె. రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని నా వృత్తిని అందరూ గౌరవించాలని కోరారు ఉపాధ్యాయుల పాత్రను పోషించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీకాంత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కళాశాల అభివృద్ధికి తీన్మార్ మల్లన్న సాయం

నవతెలంగాణ-భువనగిరి

విద్యాబుద్దులు నేర్పిన కళాశాల అభివద్ధికి సహాయ పడటం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్, జర్నలిస్టు తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం ఎస్ఎల్ఎస్ఎస్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల భవన నిర్మాణానికి రూ. 2లక్షల పదహారు వేల ను ఆర్థిక సహాయం ఆయన తన భార్య మమత (అదే కళాశాల పూర్వ విద్యార్థిని) తో కలిసి కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బందానికి అందజేశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతు అనేక మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దిన కళాశాలలో పూర్వ విద్యార్థుల కొరకు ప్రత్యేక భవనం నిర్మించటం సంతోషాదాయకం అన్నారు. తద్వారా పూర్వవిద్యార్థుల రాకపోకలతో కళాశాల అధివద్ధికి దోహదపడుతుందని ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



సంరక్షణపై శ్రద్ధ ఏది?

- రికార్డుల్లోనే మొక్కలు నాటిన వివరాలు
- అధికారుల పట్టింపులేని తనంతో ఎండి పోతున్న మొక్కలు

నవతెలంగాణ-చివ్వెంల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారంపథకం అభాసుపాలవుతోంది.లక్షల రూపాయలు వెచ్చించి నాటిన మొక్కలను పట్టించుకునే వారు లేక ఎండిపోతుండడంతో ఖర్చు చేసిన నిధులు వృథా కావడంతో పాటు ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. చివ్వెంల మండల పరిధిలో ఏటా హరితహారంలో మొక్కలు నాటుతూ ఫొటోలకు మాత్రమే ఫోజులు ఇస్తున్న అధికారులు వాటి సంరక్షణను మాత్రం గాలికి వదిలేస్తున్నారని, మొక్క నాటినప్పుడు చూపిస్తున్న శ్రద్ధ ఆ మొక్క సంరక్షణపై మాత్రం చూపడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలోని పలు గ్రామాలలో అవెన్యూ ప్లాంటేషన్‌లో అధికారులు నాటిన మొక్కలు పూర్తిగా ఎండిపోయినా దృశ్యాలు కనిపిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు.

కాగితాల్లోనే మొక్కల పెంపకం, సంరక్షణ

మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలోని ప్రధాన రహదారుల వెంట పెట్టిన మొక్కలపై మాత్రమే దృష్టి సారిస్తున్న అధికారులు, గ్రామాల వెలుపల నాటిన మొక్కలపై మాత్రం దృష్టి సారించడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారులు ప్రధాన రహదారుల వెంట ప్రయాణిస్తున్నప్పుడో లేదంటే ఎవరైన హరిత ప్రేమికులు ఎండిన మొక్కలు, సోషల్ మీడియాలో వైరల్ చేయడమో చేస్తారని మాత్రమే మొక్కలకు నీరు అందేలా చూస్తున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. నాటిన మొక్కల సంరక్షణ పై అధికారులు అసలు పట్టించుకోవడం లేదనే విమర్శలు లేకపోలేదు. కేవలం మొక్కలు నాటేటప్పుడు మాత్రమే పబ్లిసిటీ కోసం కనిపిస్తున్నారే తప్ప వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టడం లేదని నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి.గ్రామాలలో అంతర్గత రోడ్లలో నాటిన మొక్కలు సైతం చాలా వరకు కనుమరుగవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు . కేవలం కాగితాల్లోనే మొక్కల పెంపకం, సంరక్షణ ఉంటుందే కానీ క్షేత్రస్థాయిలో మాత్రం మొక్కలపై ఎవరు శ్రద్ధ వహించడం లేదని విమర్శలు వస్తున్నాయి.

హరితహారం కార్యక్రమం సమయంలోనే హడావిడి

హరితహారం కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన సమయంలోనే అధికారులు హడావిడి చేస్తున్నారు.ప్రజలకు పచ్చని వాతావరణంతో పాటు ఆహ్లాదాన్ని అందించాలనే ప్రభుత్వ లక్ష్యంను కొందరు అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల నీరుగారుతోంది. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు నీరు అందించేలా ప్రతి శుక్రవారం వాటరింగ్‌డే నిర్వహించాల్సిన అధికారులు తూతూమంత్రంగా కార్యాలయంలోనో, లేదంటే ప్రధాన రహదారుల వెంట ఉన్న మొక్కలకో నీటిని అందించి మమ అనిపించేస్తున్నారు. హరితహారం కార్యక్రమం ప్రారంభం అయిన ప్రతీసారి మొక్కలను ఎవరైన తొలగించినా, పశువులు, మేకలు వాటిని పాడుచేసినా సంబంధిత వారికి జరిమానాలు విధించిన సందర్భాలు ఉంటున్నాయి. కానీ ఆ తర్వాత నిత్యం వాటిని సంరక్షణ చేపట్టేందుకు చర్యలు మాత్రం కరువవుతున్నాయి.హరితహారం మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హరితహారం మొక్కలను కాపాడడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ఎంపీడీవో సంతోష్‌కుమార్



మండలంలోని వివిధ గ్రామాలలో హరితహారంలో నాటిన ప్రతి మొక్కకు వారంలో రెండురోజులు తప్పనిసరిగా నీళ్లు పోయాలి. చనిపోయిన మొక్కలస్థానంలో వేరే మొక్కలను నాటాలి.మొక్కలను సంరక్షించే బాధ్యత కార్యదర్శులు తప్పనిసరిగా తీసుకోవాలి.వేసవిలో మొక్కలు చనిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలి.మొక్కలు సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటాం.

24న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటన

- జాబితాలో మార్పులకు మార్చి 14 వరకు గడువు
- ఏప్రిల్ 4న తుది జాబితా
- 600 పోలింగ్ కేంద్రాలు..427302 మంది ఓటర్లు
- కలెక్టర్ హరిచందన దాసరి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా ఈనెల 24వ తేదీన ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించనున్నట్లు కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు.బుధవారం ఆమె తన చాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రుల ముసాయిదా ఓటరుజాబితా విడుదల చేసిన తర్వాత జాబితాలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు ఉన్నట్టయితే ఈ నెల 24వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.అనంతరం ఏప్రిల్ 4వ తేదీన పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తామని తెలిపారు. పట్టభద్రుల ఓటింగ్ కోసం జిల్లావ్యాప్తంగా 95 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారంతో కూడిన జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమావేశంలో అందజేశారు. పోలింగ్‌స్టేషన్ల జాబితా పరిశీలించిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలుపగా అట్టి పోలింగ్‌స్టేషన్ల జాబితాను ఈసీఐకి పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గంలో 4 లక్షలా27 వేలా302 మంది ఓటర్లుగా నమోదయ్యారన్నారు.మొత్తం నియోజకవర్గంలో 600 పోలింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, గుమ్మలమోహన్‌రెడ్డి (కాంగ్రెస్), పోతేపాక లింగస్వామి (బీజేపీ), బక్క పిచ్చయ్య (బీఆర్ఎస్), బి.మల్లికార్జున్ (టీడీపీ), యారా శ్రీను (ఏపీపీ), ఎస్.కె.చాంద్ పాషా (బీఎస్పీ), మహమ్మద్ అబ్దుల్‌మాలిక్ (ఏఐఎంఐఎం), ఎండి. ఖుతుబుద్దిన్ (ఏఏపీ), సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఎలక్షన్ డీటీ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రూ.35.5 కోట్లు..541 పనులు

- ఉపాధి హామి నిధులతో గ్రామాల్లో పనులకు ప్రతిపాదనలు..
- గ్రామాల్లో ప్రజలకు తీరనున్న కష్టాలు..
- సిసి రోడ్లు, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ బిల్డింగ్ కోసం ఖర్చు చేయనున్న అధికారులు..
- మార్చిలోగా పనుల పూర్తికి యాక్షన్ ప్లాన్ సిద్ధం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

గ్రామ పంచాయతీల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ఫండ్స్ వినియోగించనున్నారు. ఎన్ఆర్ఈజీఎస్‌ఫండ్స్ లలో 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్‌గా శాశ్వత పనులు నిర్వహించుకునే అవకాశం ఉంటుంది. దీనితో జిల్లాలోని 23 మండలాల్లో రూ. 50 కోట్లు కాంపోనెంట్‌ఫండ్స్ అందుబాటులో ఉండగా మొదటి దశలో రూ. 35.5 కోట్ల పనులకు అనుమతించారు.ఈ ఫండ్స్ తో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 541 పనులకు ఆమోదం తెలిపారు. ఈ పనులను మార్చిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, డీఆర్‌డీఏ, ఇంజినీరింగ్‌అధికారులను ఆదేశించడంతో గ్రామాల్లో పనులు చేపట్టేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌అధికారుల పర్యవేక్షణలో పనులు చేపట్టాల్సి ఉండగా ఈ మేరకు వారు ఎస్టిమేషన్స్ సైతం సిద్ధం చేశారు.

ఎస్టిమేషన్స్ సిద్ధం..

ఉపాధి హామీచట్టంలో మంజూరైన ఫండ్స్ లకు సంబంధించి వర్క్స్ చేపట్టేందుకు పంచాయతీరాజ్‌శాఖ అధికారులు అందుకు సంబందించిన ఎస్టిమేషన్స్ సిద్ధం చేస్తున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలోని గ్రామ పంచాయతీల్లో సీసీరోడ్లు ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి, పరిపాలన పరమైన శాంక్షన్స్ తీసుకున్నారు.ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణంకు ప్రతిపాదనలు రాగా డ్రైన్స్, అంగన్‌వాడీబిల్డింగ్స్, పీహెచ్‌సీల ప్రహరీల నిర్మాణం, గ్రామ పంచాయతీ బిల్డింగ్‌ల నిర్మాణం కూడా చేపట్టాలని నిర్ణయించారు. జిల్లాస్థాయి కమిటీలో కలెక్టర్ చైర్మెన్‌గా, జిల్లా పంచాయతీరాజ్‌ఇంజినీరు, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీ అధికారులు సభ్యులుగా ఉంటారు. జిల్లాలో మొత్తం రూ. 35.5 కోట్ల వ్యయంతో 541 వర్క్స్ చేపట్టనున్నారు.నియోజకవర్గాల వారీగా.ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాకు రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యా యి. అందులో ముందుగా రూ. 35.5 కోట్లతో 541 పనులను ఆమోదించారు. సూర్యాపేట నియోజకవర్గంలో 127 పనులకు రూ.7 కోట్ల, తుంగతుర్తి నియోజకవర్గంలో 141 పనులకు రూ. 7.5 కోట్లు కేటాయించారు. అదే విదంగా కోదాడ నియోజకవర్గానికి 136 పసనులకు రూ. 10 కోట్లు, హుజూర్ నగర్‌నియోజకవర్గానికి 157 పనులకు గాను రూ. 11.20 కోట్లు ఖర్చు చేయనున్నారు. వీటిని మండలాలు, గ్రామాల వారీగా పంపిణీ చేశారు.సూర్యాపేట, తుంగతూర్తి నియోజకవర్గాలలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనుండగా.... కోదాడ, హుజుర్‌నగర్‌నియోజకవర్గాలలో సీసీరోడ్లతో పాటు డ్రైన్స్, సైడువాల్లు, పిహెచ్‌సీ, అంగన్‌వాడీలకు సైడ్‌వాల్స్ నిర్మాణం, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులను మార్చి 31 లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. లేదంటే ఫండ్స్ వెనక్కు పోయే అవకాశం ఉంది.

సీసీ రోడ్లతో మారుతున్న గ్రామాల రూపు రేఖలు..

గ్రామాల్లో ఎమ్మెల్యే నియోజకవర్గ డెవలప్ మెంట్ ఫండ్స్(ఏసీడీఎఫ్), ఉపాధిహామీ పథకం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి ఫండ్స్ మంజూరు చేస్తున్నారు. ఇవే కాకుండా మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ నిధులతో కూడా సీసీ రోడ్ల నిర్మాణం కొన్నాళ్ల నుంచి పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఇలా గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించడం వల్ల గ్రామాల రూపురేఖలే మారిపోతున్నాయి.

మార్చి 31లోపు పనులు పూర్తి చేస్తాం..

జిల్లా పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్‌రావు

సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ రూ.35కోట్లతో 541 వర్క్స్ చేపట్టాం.మరో రూ.15కోట్ల ఫండ్స్‌తో మరికొన్ని పనులను చేపడుతున్నాం. గ్రామాలలోని సీసీరోడ్లు, డ్రయినేజీలు, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ బిల్డింగ్స్‌లను చేపడుతున్నాం.మార్చి 31వరకు పనులను పూర్తి చేస్తాం.

కోదాడలో కరోనాలా వ్యాపిస్తున్న గంజాయి

- గంజాయితో జరభద్రం
- గల్లీలలో కూడా గంజాయి అమ్మడంతో ప్రజలు
- తమ పిల్లల విషయంలో భయాందోళన
- అధికారులు ప్రతిరోజు దాడులు జరపాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడలో కరోనా లా గంజాయి గల్లీ గల్లీలలో అమ్మిన సంఘటన తెలియడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.కొన్నేండ్ల కింద గంజాయి అంటే ఎక్కడో కలకత్తా హైదరాబాద్ ముంబై ఏరియాలో ఉండేది అనుకునేవారు.ఇటీవల తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల్లో కేజీల కొద్దీ గంజాయి లభ్యం కావడంతో పట్టణంలోకి రాదుఎక్కడికో వెళ్తుందనుకున్నారు.కానీ పరిస్థితులు మారి పట్టణంలో ముఖ్య కుడళ్ళలో గ్రాముల లెక్క అమ్ముతున్నారు.పట్టణంలో అప్కారి పోలీసులు జరిపిన దాడుల్లో ముఖ్య కుడళ్ళు అయినా ఖమ్మం క్రాస్ రోడ్ బొబ్బిలమ్మ గుట్ట సమీపంలో విష్ణురామ్ థియేటర్ సమీపంలో గంజాయి అమ్ముతూ ఆరుగురు పట్టుబడడంతో ఒక్కసారిగా పట్టణ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పట్టణంలోని గల్లీలలో కూడా గంజాయి అమ్మడంతో తమ పిల్లలు విషయంలో పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే గంజాయి గ్రామాలలో కూడా విక్రయాలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.గతంలో పట్టణంలో తన కుమారుడు గంజాయి కి అలవాటు పడడంతో కుమారుడిని స్తంభానికి కట్టివేసి కారం కళ్ళల్లో పెట్టి కొట్టిన సంఘటన చూస్తే అర్థమవుతుంది.ఈ సంఘటన చాలు యువత ఏ విధంగా గంజాయికి అలవాటు పడుతున్నారో తెలుస్తుంది.అదేవిధంగా ఈజీ మనీ కి అలవాటు పడి కొంతమంది యువత వాటిని అమ్ముతూ పోలీసులకు పట్టుబడి తమ జీవితాలను కటకటాల పాలు చేసుకుంటున్నారు.ఇదే విధంగా పట్టణంలోని పోలీసు అధికారులు అందరూ కలిసి ప్రతిరోజు దాడులు జరపాలని గంజాయి కోదాడలో కరోనాల వ్యాపించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సూత్రధారులను పాత్రధారులను పట్టుకోవాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.



రిటైర్డ్ ఉద్యోగులకు బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం దేవరకొండ పట్టణంలోని పెన్షనర్స్ సామాజిక సేవా భవనంలో నిర్వహించారు. 10 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నూతనంగా ఏర్పడిన ఉప ముఖ్యమంత్రి, కొంతమంది మంత్రులను రాష్ట్ర కార్యవర్గం మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ బోర్డు, పే రివిజన్ కమీషనర్, కు సంఘం తరపున వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్టీసీ బస్సులో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి .చంద్రశేఖర్ నివేదికను ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు జి .వెంకటేష్, కార్యదర్శి జె ల్లా శ్రీశైలం, జిల్లా భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గాయం నారాయణ, గౌరవాధ్యక్షులు నూనె రంగయ్య, దేవరకొండ అధ్యక్ష ,కార్యదర్శులు టి .నరసింహ, అంకం చంద్రమౌళి, పంగు నూరి లింగయ్య, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన ఉండాలి



- అవగాహనా సదస్సులో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి దీప్తి

నవతెలంగాణ-దేవరకొండ

మారుమూల ప్రాంతాల ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి దీప్తి అన్నారు. బుధవారం దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలం కొత్త కంబాలపల్లి గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో జిల్లా లీగల్ సర్వీసెస్ నల్గొండ ఆధ్వర్యంలో జరిగిన చట్టాలపై అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం మారుమూల గ్రామాలలో పుట్టిన పిల్లలను వదిలివేయడం, బాల్య వివాహాలను జరిపించడం, బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం, మరియు స్త్రీలపై జరుగుతున్న అగత్యాలపై కఠినమైన చట్టాలు ఉన్నాయని, వాటిని అవగాహన చేసుకోవడం ప్రజలకు అవసరమన్నారు . పుట్టిన పిల్లలను కాపాడుకోవడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. కార్యక్రమంలో జిల్లా సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ,డీఎహెచ్వో కొండలరావు, డిటిడిఓ రాజకుమార్, డి ఈ ఓ బిక్షపతి, డిడబ్ల్యుఓ నాగిరెడ్డి, ఐసిడిఎస్ పి డి సక్కుబాయి, డిప్యూటీ డిఎమ్హెచ్వో కృష్ణకుమారి ,ఆర్డిఓ శ్రీరాములు, భరోసా ఎస్ఐ అంజలి ,తాసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కళకళలాడిన సమ్మక్క సారక్క జాతర

నవతెలంగాణ-పెద్దవూర



మండల పరిధిలోని నీమానాయక్ తండా పంచాయతీలోని పొట్టిచెలిమ వద్ద వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవాలుగా కొలుస్తున్న, సమ్మక్క సారక్క జాతరకు బుధవారం భక్తులతో కళకళలాడింది. తమిళనాడు దివంగత సిఎం జయలలిత పిఏ మీనమ్మ తరుపున అమ్మ వారికీ పసుపు, కుంకుమ, గంధం, బెల్లం, నూతన పట్టు వస్త్రాలు పంపించడంతో జాతర బుధవారం ప్రారంభమ యింది. నాగార్జున సాగర్ నియోజకవర్గానికి కుంభమేళాగా పేరుగాంచిన ఈ జాతర ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుగుతుండడంతో భక్తులతో శోభాయమాణంగ మారింది. పవిత్రమైన కృష్ణానది ఒడ్డున పొట్టిచేలిమ వద్ద సమ్మక్క, సారక్క, నాగులమ్మ దేవతలకు ఘనంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు వన దేవతలకు పసువు, కుంకుమలతో బెల్లం, వడిబియ్యం సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించు కుంటున్నారు. ఈ జాతరను ఆర్గనైజర్ గుంజా కృష్ణం రాజు, దేవాలయం అధ్యక్షులు నాగపురి లక్ష్మి రామస్వామి, బోర్డు ఆఫ్ ట్రస్ట్ నాగపురి వెంకట పతి, కమిటీ సభ్యులు వెంకట్ పతిరాజు, సాయి, సంభశివ, ప్రియదర్శిని, విజయ,లహరి, నమిత, మహాలక్ష్మివారి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సావాలు జరుగుతున్నాయి.

గర్భిణులు, పిల్లలకు టీకాలు



పెద్దవూర:గర్బిణులు, పిల్లలను వ్యాధులబారి నుంచి కాపాడటానికి జిల్లా వైద్యారోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య సెంటర్లలో గర్బిణీలకు, బాలింతలకు, చిన్నారులకు వ్యాది నిరోధక టీకాలు వేస్తున్నారు. జాతీయ ఆరోగ్య పాలసీలో భాగంగా ప్రతిఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అందులో భాగంగా బుధవారం మండలంలోని వెల్మగూడెం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్బిణీలకు, చిన్నారులకు ఏఎన్ఎం అంజలి, ఆశా వర్కర్లు నాగమ్మ, రేణుక గర్భిణీ బాలింతలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.

తిరుమలగిరిలో ధ్వజారోహణ వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తిరుమల కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం మండలఅధ్యక్షులు, సూర్యాపేట జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఆవరణలో ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇమ్మడి సోమనరసయ్య గృహం నుండి తలంబ్రాలను పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా తీసుకెళ్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.తదుపరి ద్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు అనంతరం ఇమ్మడి సోమనర్సయ్య మాట్లాడుతూ ఈ పూజల వల్ల వెంకటేశ్వరస్వామి దీవెనలతో తిరుమలగిరి పట్టణంతో పాటు మండల ప్రజలు సుఖశాంతులు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కోరారు.

నల్లగొండలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాబోయే ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కాని మన్మథరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ లోక్ సభ బిజెపి అభ్యర్థిగా టికెట్ ను ఆశిస్తున్నానని గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ జనతా జనతా పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో పాఠశాల, కళాశాలను నడిపానన్నారు. విద్యావేత్తగా విద్యా సంస్థలు నెలకొల్పి వేలాదిమందికి విద్యను అందించిన చరిత్ర తనకు ఉందని చెప్పారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు ఆశీస్సులతో తనకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అవకాశం కల్పిస్తే వేలాది సహకరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బూర మల్సూర్‌గౌడ్, దోసకాయల ఫణినాయుడు, గద్దల గణేష్, జటంగి ఉపేందర్, గుణగంటి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విపంచి ఫౌండేషన్‌కు పుస్తకాలు అందజేత

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్న విపంచి ఫౌండేషన్ చైర్మెన్ అనుముల శ్రీనువాస్ కు బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ ప్రధానకార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి 200 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రోత్సహాన్ని అందజేస్తున్న శ్రీనువాస్‌ను వారు అభినందించారు.విపంచి ఫౌండేషన్ చైర్మెన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయాలలో పుస్తకాలు ఏర్పాటుకు సహకరించిన బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్‌తో పాటు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ ట్రస్టీ సభ్యులు అనుముల అక్షయ, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శి బాల్‌రెడ్డి, కృష్టారెడ్డి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై దాడి,మద్యం స్వాధీనం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన ఐతరాజు శ్రీను అక్రమంగా తన ఇంట్లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం పోలీసులు దాడులు నిర్వహించి తొమ్మిది ఐబీ,8 ఆఫీసర్ ఛాయిస్ ఫుల్‌బాటిల్స్, 9 ఐబీ,6 ఆఫీసర్ ఛాయిస్ క్వాటర్‌లు స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కే.రంగారెడ్డి తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా ఎవరైనా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.ఆ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకర్‌రెడ్డి, సైదులు, రమేష్, వహీద్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

భార్య వెళ్ళిపోయిందని..తట్టుకోలేక ఉరివేసుకొని ఆత్మహత్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలపరిధిలోని దాసరిగూడెం గ్రామానికి చెందిన పోలగాని యోగిత్ (26) చిన్నచిన్న కలహాలతో తన భార్య ప్రవళిక ఇంటిని వదిలిపెట్టి వెళ్లి పోయిందని తట్టుకోలేక మానసిక మనోవేదనతో బుధవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పోలగాని యోగిత్ అతని భార్య ప్రవళిక చిన్నచిన్న విషయాలపై తరచుగా గొడవ పడుతున్నారు.దీంతో ప్రవళిక ఇంటిని వదిలేసి తన అమ్మగారింటికి వెళ్లిపోయింది. అది తట్టుకోలేక యోగిత్ ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులు స్వయం సమృద్ధి సాధించాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

విద్యార్థులు స్వయం సమృద్ధి సాధించాలని ప్రధానోపాధ్యాయులు పి.శేఖర్ అన్నారు. మండలంలోని జనగాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు నిర్వహించిన స్వపరిపాలనదినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యాధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పద్రానోపాధ్యాయులు పి.శేఖర్ ఉపాధ్యాయులు ఆర్.గోవర్ధన్ రెడ్డి,కె.ఉమశ్రీ, ఎమ్.సంధ్యారాణి, అబ్దుల్ ఘని పాల్గొన్నారు.

ముగిసిన చెర్వుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు

- పెరిగిన. ..భక్తజన సందోహం
- పెరిగిన హుండీ ఆదాయం
- ఘనంగా గ్రామోత్సవం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కోరుకున్న వారికి కొంగు బంగారంగా. నిలుస్తున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు. బుధవారం స్వామివారి గజ వాహన సేవ గ్రామోత్సవంతో ఘనంగా ముగిశాయి. గతంలో కంటే భక్తజనలు ఎక్కువగా రావడం చెరువు గట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు. భక్తులతో భక్తకన్న సందోహం కిక్కిరిసిపోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈనెల 14 నల్లగొండ పట్టణంలో నగరోత్సవం, కార్యక్రమంతో నూతన ఉత్సాహాన్ని అందిపుచ్చుకొని 16న స్వామివారి కల్యాణ మహోత్సవం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం సారథ్యంలో అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు.18న స్వామి వారి అగ్నిగుండాలు. కార్యక్రమంలో గతంలో కంటే ఎక్కువ మంది భక్తులు అగ్ని కంకలు తొక్కడం, శివసత్తులతో నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. 19న దేవస్థాన పురవీధుల్లో అశ్వ, వాహన సేవ, దోపోత్సవం వైభవంగా జరిగింది. 20న స్వామివారికి మహా పూర్ణాహుతి పురుషోత్సవం ఏకాంత సేవలు ఆలయ అర్చకులు నిర్వహించారు. బుధవారం చెర్వుగట్టు,ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో శ్రీ పార్వతీ పరమేశ్వరులు గజ వాహన సేవతో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా గ్రామస్తుల కోలాహలముతో నృత్యాలతో అర్ధరాత్రి వరకు కొనసాగింది.

పెరిగిన హుండీ ఆదాయం..

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు ఆలయం బ్రహ్మోత్సవాల్లో గతం కంటే హుండీ ఆదాయం భారీగా పెరిగింది.16న జరిగిన స్వామి వారి కల్యాణమహోత్సవంలో కట్న కానుకల రూపంలో. తొమ్మిది లక్షలా 90 వేలా 520 రూపాయలు ఆదాయం వచ్చింది.గతేడాది ఆరు లక్షలా 18వేలా 725 రూపాయలు మాత్రమే వచ్చింది.18న స్వామి వారి అగ్నిగుండాల్లో రూ. 60,580 కట్నాల రూపంలో వచ్చింది.


ఘనంగా గ్రామోత్సవం..

స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు చివరి ఘట్టమైన శివపార్వతులకు గజవాహన సేవతో చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో గ్రామోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి.చెర్వుగట్టు ఎల్లారెడ్డి గూడెం గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో శివపార్వతులను ఆదరించి భక్తుల కొలహాలమ్, కాగడాల వెలుగుతో గ్రామాల్లో భారీగా ప్రదర్శన నిర్వహించారు.ఈ వేడుకల్లో బ్రహ్మోత్సవాల ఉత్సవాధికారి మహేంద్రకుమార్, ఆలయ కార్య నిర్వహణాధికారి సిరికొండ నవీన్, ప్రధానఅర్చకులు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, అర్చకులు రాంబాబుశర్మ సతీష్‌శర్మ, ఆలయ సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, శంకర్, వంశీ, భరత్, మహేందర్, ఆయా గ్రామస్తులు, రేగట్టె నర్సింహారెడ్డి, గడుసు శశిధర్, నేతగాని కృష్ణ, రమేష్,వడ్డె భూపాల్‌రెడ్డి, గౌరీదేవి, నర్సింహ, ా తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించాలి

నవతెలంగాణ-హాలియా

మాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించాలని చింతగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. అనుముల మండలం చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన అంతర్జాతీయ మాతభాషా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో మాతభాష కోసం పోరాడి భాషా ప్రేమికులకు నివాళిగా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మాతభాషా దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ సాగర్ల సత్తయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్యాం ప్రసాద్, యం. డి పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, ఈగల లింగయ్య, శ్రీనివాస్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



'ప్రయివేట్ కళాశాలల దోపీడీపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-దేవరకొండ

స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌తో పాటూ రూ.5 వేలు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ దేవరకొండ అధ్యక్షులు మహమ్మద్ శోభన్ బుధవారం డిమాండ్ చేశారు. ప్రవేట్ కళాశాలలో చదువుతున విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నటువంటి ప్రైవేట్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న ప్రవేట్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు స్కాలర్షిప్ల రాక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. విద్యార్థుల నుండి నగదు వసూలు చేస్తున్న ప్రవేట్ కళాశాల యజమాన్యం పై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. స్కాలర్షిప్, రియంబర్స్మెంట్‌తో పాటు 5 వేలు నగదు చెల్లించాలని ప్రవేట్ కళాశాల యజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్త్యా రాజేష్, మూడవత్ అఖిల్, రామవత్ కళ్యాణ్, మానవత్ రమేష్, కేతావత్ రవీందర్, బాణవాత్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

మేడారం చల్లూరును సందర్శించిన సీపీఐ నేతలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని యాదాద్రి మేడారం చల్లూరు గ్రామంలో వనదేవతలు సమ్మక్క సారలమ్మ జాతరను సీపీఐ నేతలు సందర్శించి దర్శించుకున్నారు. ప్రజలందరికీ ఆశీస్సులు అందజేయాలని సందర్భంగా మొక్కుకున్నారు. సందర్శించిన వారిలో జిల్లా రైతు సంఘం నాయకులు కొల్లూరు రాజయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం లకు మాజీ సర్పంచ్ వంచ వీరారెడ్డి, వైస్ ఎంపీపీ కాయితి శ్రీనివాస్ రెడ్డి, అరకల బుచ్చిరెడ్డి, పూజారులు ఉచ్చేంతల సరిత ఉపేందర్, ఉచ్చేంతల భూపాల్ ఆశీర్వచనం అందజేశారు.

బెల్ట్‌షాప్ నిర్మూలన కమిటీ

నవతెలంగాణ-చండూరు

మండలంలోని ఉడతలపల్లి, పడమటి తాళ్ల గ్రామ పంచాయతీల పరిధిలో మునుగోడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బెల్ట్ షాప్ నిర్మల కమిటీ ఆ గ్రామ మాజీ సర్పంచులు కొరిమి ఓంకారం అలివేలు, మేకల వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో 10 మంది మహిళలు, 10 మంది పురుషులు ఏర్పాటు చేశారు. బెల్ట్ షాప్‌ల వల్ల కలిగే నష్టాలు, ఆర్థికంగా, ఆరోగ్యంగా పరంగా కలిగే నష్టాలు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావలి ఆంజనేయులు, మండల కోఆప్షన్ సభ్యులు శుజావుద్దిన్, బంగారిగడ్డ ఎంపీటీసీ పల్లెవెంకన్న, మాజీ సర్పంచులు ఏ.లింగయ్య, సాపిడిరాములు, భూత రాజ్ ఆంజనేయులు, మేకలయాదయ్య, ఇరిగిరాజు, కడారి లక్ష్మణ్,మాజీ ఉపసర్పంచ్ గంట తులషయ్య పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి బీసీలకు ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవిని బీసీలకు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలగాని వెంకటేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం యువజన, విద్యార్థి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మార్కెట్ కమిటీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటినుండి మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఒకసారి ఎస్సి మరోసారి ఎస్టి జనరల్‌గా రిజర్వేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈసారి జనరల్ మహిళకు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. జనరల్ స్థానంలో సామాజిక న్యాయం పాటించి బీసీలకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించాలన్నారు. నియోజకవర్గంలో బీసీలు అత్యధికంగా ఉన్నారని బీసీ రిజర్వేషన్ చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై జిల్లా మంత్రులు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్, పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు చిలుకల మురళి యాదవ్, రాయించు నరసింహ, నియోజకవర్గ బీసీ సంఘం నాయకులు అజయ్, గంగాధర్, హరితేజ, కష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి సేవా సంస్థలచే వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-రాజాపేట

శ్రీ సత్య సాయి సేవ సంస్థల-తెలంగాణ విభాగంచే రాష్ట్ర వ్యాప్తంగ "కాలము వథా చేసిన జీవితం వథా" అనే అంశం పై నిర్వహింపబడిన వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బుధవారం సర్టిఫికెట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజాపేట, నెమిల సమితీ సభ్యులు ప్రవీణ్, బాలకిషన్, సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ సత్య సాయి బాబాకు ప్రత్యేక పూజలు మంగళహారతి భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సోమసాని సురేందర్ అధ్యాపకులు కష్ణ, పున్ రాజ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి మేడారంకు జెల్ల పరమేష్ విరాళం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం చల్లూరు గ్రామ పరిధిలోని యాదాద్రి మేడారం జాతర కోసం తనవంతు బాధ్యతగా సామాజికవేత్త బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల పరమేష్ గౌడ్ 11,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కతజ్ఞతలు చెప్పారు.

పుస్తె మెట్టెలు బహూకరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని వీరవెల్లి గ్రామ సర్పంచ్ తంగిలపల్లి కల్పనా శ్రీనివాసచారి సర్పంచ్ ఎన్నికల హామీలో భాగంగా బుధవారం దాసరి పద్మ నాగేష్ దంపతుల ప్రథమ పుత్రిక లక్ష్మీ భవాని సాయికుమార్ వివాహమునకు పుస్తె మెట్టెలు బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో గ్రామాన్ని అభివద్ధి చేసినట్లు తెలిపారు. సర్పంచ్ కాకముందు ఇచ్చిన హామీలో భాగంగా నేడు గ్రామ శాఖ అందుబాటులో ఉంటూ అన్ని అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

భవిత సెంటర్‌ను సందర్శించిన పెసరులింగారెడ్డి

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని భవిత సెంటర్‌ను ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ యాదాద్రి జిల్లా కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివరాలను భవితా సెంటర్ నిర్వాహనను అడిగి తెలుసుకుని సంధ్యారాణిని, కుందార సత్యంలను అభినందించారు. అంతకుముందు బేగంపేట సెంటర్ ను కూడా లింగారెడ్డి సందర్శించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అరూరుకు చెందిన మహ్మద్ ఖలీల్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను అదే గ్రామానికి చెందిన స్వర్గీయ తుమ్మల నర్సయ్య సేవా సమితి సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.12 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్, తుమ్మల సంతోష్ ,తుమ్మల మధుసూదన్, మురళి,బండారు నరసింహారెడ్డి, కసర బోయిన లింగయ్య, పిట్టల సుధాకర్ ,చెమ్మయ్య, చంద్రయ్య, ఆవుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ఆలేరు పట్టణంలో ఒక పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న పట్టణానికి చెందిన తోట మల్లయ్య ఇటీవల అనారోగ్యంకు గురై బైపాస్ సర్జరీ కావడంతో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ వార్షికోత్సవానికి ఆహ్వానం

నవతెలంగాణ-రాజాపేట

మండలపరిధిలోని కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం రాజపేట పట్టణ కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ కు రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అందజేశారు. ఈసందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఈనెల 25 న రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రికను రాజపేట మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ఉప్పల రమేష్ కు అందజేసి అనంతరం రాజపేట మండల ఆర్యవైశ్య నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు.

రామన్నపేట ఎస్సైగా మల్లయ్య

నవతెలంగాణ-రామన్నపేట

మండలానికి నూతన ఎస్సైగా పి మల్లయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే వారు ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని ఆయన కోరారు. సైబర్ నేరగాల ఉచ్చులో పడద్దని, అపరిచిత కాల్స్ వస్తే అటెండ్ చేయొద్దని ఆయన సూచించారు.

సంస్థాన్‌నారాయణపురం ఎస్సైగా జగన్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలానికి నూతన ఎస్సైగా జే జగన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ రాఘవేంద్ర స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. వనస్థలిపురం ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన జగన్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీ నాయకుల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానన్నారు.

ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు విశేష ప్రాధాన్యం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

భారత ఆహార సంస్థ, తమ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ , సంక్షేమానికి విశేష ప్రాధాన్యం ఇస్తుందని సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సుశీల్‌కుమార్ సింగ్ తెలిపారు.నల్గొండలోని రివర్ నిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం భారతఆహార సంస్థ నల్గొండ జిల్లా కార్యాలయం లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఆహార సంస్థ ప్రధాన కార్యాలయం, న్యూ ఢిల్లీ వారి ఆదేశాల మేరకు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి రెవెన్యూ జిల్లాలో కనీసం ఒక ఆస్పత్రిని ఎంపానెల్ చేసుకోవాలని, ఆ దిశగా తమ కార్యాలయం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఈ మెడికల్ క్యాంప్ నేడు సంస్థ నల్గొండ గోదాములో నిర్వహించ బడుతోందనీ, కావున ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రివర్ నిమ్స్ ఆస్పత్రి ప్రతినిధి వీరారెడ్డి మాట్లాడుతూ, అనతి కాలంలోనే నాణ్యమైన సౌకర్యాలతో తమ ఆస్పత్రి ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందని, కార్డియాలజీ, న్యూరాలజీ, గాస్ట్రోంటరోలజీ వంటి అనేక ప్రత్యేక విభాగాలు తమ ఆసుపత్రి లో అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యార్థం హెల్త్ స్కీములు, ప్రత్యేక ప్యాకేజీలు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యకమంలో సంస్థకు చెందిన సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొని, వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు,కేఎన్‌కే.ప్రసాద్, కేకేషా, విద్యాసాగర్, కె.కృష్ణమూర్తి, హాస్పిటల్ కమిటీ సభ్యులు సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ అభినందనీయం

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమని మాజీ ఎంపీపీ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ మండలం పడమటిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు మాథ్స్, సైన్స్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద విద్యార్థులకు మరింత మెరుగన్న సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని సూచించారు. ఈ కార్యకమంలో పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండురంగా రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి, పల్లా రంగారెడ్డి,ఉడుత జంగయ్య, బొడ్డుపల్లి అర్జున్,పల్లె ప్రేమ్ కుమార్, పల్లె బారిములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఐ యూనిట్, రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు .అనంతరం విద్యార్థులకు నిత్యజీవితంలో పాటించాల్సిన విషయాలు ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు వైద్య విషయాలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ మంగా, మెడికల్ సిబ్బంది,కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి,డాక్టర్ నగేష్,శ్రీనివాస్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ధర్నా

నవతెలంగాణ-శాలిగౌరారం

నాలుగేండ్లుగా ప్రేమ పేరుతో మోసంచేసి, ఎంగేజ్మెంట్ అయిన తర్వాత కూడా పెండ్లికి నిరాకరించడంతో అసహనానికి లోనైనా ఆకారం గ్రామానికి చెందిన దుప్పెల్లి ఝాన్సీ ప్రియుడైన ఇంద్రకంటి వెంకటేష్ ఇంటి ముందు బుధవారం ధర్నాకు దిగింది.తనకు న్యాయం చేయాలని కోరింది.అన్ని పార్టీల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆవేదన వ్యక్తం చేసింది.

నేడు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

నేడు సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి మహోత్సవ వేడుకలు ఆలేరు నియోజకవర్గ స్థాయిలో యాదగిరిగుట్ట మండలం మల్లాపురం దేవ నాయకుల మఠ్రి వద్ద గురువారం నిర్వహించనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. జయంతి ఉత్సవాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పీఎన్‌ఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

పిఎన్‌ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పడమటి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను వలిగొండ మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో బుధవారం పిఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో సాధన మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సాధన మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో పండ్లను పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అద్యక్షులు చేగూరి జంగయ్య, చేగూరి గోపాల్, రాజమల్లు, విజయభాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నర్సిరెడ్డి, సతీష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బాలనర్సింహ, లక్ష్మయ్య, మహేందర్ రెడ్డి , శ్రీశైలం, జహంగీర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఫామ్‌ల్యాండ్‌తో అధిక ఆదాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఫార్మ్ ల్యాండ్‌తో అధిక ఆదాయం పొందవచ్చు అని స్వయాం హెూమ్స్ చైర్మన్ వి జంగయ్య అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక రెవెన్యూ పరిధిలో 8వ వార్షికోత్సవం పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈసంధర్భంగా అగరువనం సైట్ వెంచర్‌లో స్వయం రిసార్ట్స్ అండ్ స్విమ్మింగ్ ఫూల్ ను ఆయన ప్రారంభించారు. గంధపు చెక్కల రారాజు అయిన అగర్ ఉడ్ ని దక్షిణ భారత దేశంలో నే మొట్టమొదటి సారిగా వెంచర్ రూపంలో కస్టమర్లకు పరిచయం చేసామని చెప్పారు.ప్రప్రథమంగా అగరువనం లో అతి తక్కువ ధరలో 30 నెలల సులభ వాయిదా పద్ధతులలో అగ్రశ్రేణి ఫామ్ లాండ్ వెంచర్ ఇదొక్కటే అని ఆదాయపు కల్పవృక్షం అగరువనమని చెప్పారు.స్థలం కొన్న తరువాత స్థలం మీది,సంపద కూడా మీదేనని కానీ సాగు మాత్రం మేమే చేస్తామని వివరించారు.ప్రమోటర్లు కస్టమర్లకు సేవలందిస్తూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్త నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి లక్ష్మీరాజగోపాల్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్ కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మావెంకటయ్య, కాసర్ల మంజులశ్రీనివాస్ రెడ్డి,అంతటి విజయలక్ష్మి బాలరాజు,పోలోజు వనజఅనిల్ కుమార్ బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి,బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్ నాయకులు బాలు నాయక్, మహేంద్ర, మొగుదాల రమేష్ గౌడ్,రావుల స్వామి, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దగోని రమేష్ గౌడ్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-బీబీనగర్

గ్రామాల్లో జరుగుతున్న నేరాల పట్ల గ్రామ యువత నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్థానిక బీబీనగర్ ఎస్సై రమేష్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రహీంఖాన్ గూడ గ్రామంలో గ్రామ ప్రధాన కూడలి వద్ద గ్రామ యువతకు నేరల నియంత్రణపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువత గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు జరగకుండా చూస్తూ పోలీసుల సహకారంతో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో రాత్రి సమయంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచారాన్ని గమనించినట్లయితే వెంటనే 100 నెంబర్ ద్వారా పోలీసులకు తగు సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు